మానేరు
# జనత ®
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక

26.2.2026 గురువారం Thursday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 308 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar

నేడు జింబాబ్వేతో మ్యాచ్
టీం ఇండియా తుది జట్టులో కీలక మార్పులు



7

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి...మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

# తగ్గిన సుంకం.. తగ్గని ధర!






## జీఎస్టీ కోతల లాభం ఎవరికి?

## ప్రకటనలు ప్రభుత్వానివి... లాభం మార్కెట్‌దా?



యాంసాని శివ కుమార్,
ఎడిటర్/ జనతా న్యూస్

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపులపై వరుస ప్రకటనలు చేస్తోంది. నిత్యవసరాలు, ప్యాకేజ్డ్ ఫుడ్స్, హోటల్ ఆహారం వంటి రంగాల్లో పన్ను భారం తగ్గించామని చెబుతోంది. కానీ మార్కెట్‌లోకి వెళ్లే వినియోగదారుడికి ఆ తగ్గుదల స్పష్టంగా కనిపించడం లేదు. కిరాణా దుకాణం నుంచి హోటల్ బిల్లు వరకు సామాన్యుడి ఖర్చు మాత్రం పెద్దగా మారలేదన్న భావన విస్తరిస్తోంది.

6

# సొంత భవనాల్లో రెవెన్యూ కార్యాలయాలు

## తహసిల్, ఆర్డీవో కార్యాలయాల నిర్మాణం

## అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి

ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శక పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సచివాలయంలోని తన కార్యాలయంలో బుధవారం రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి పొంగులేటి భవనాల్లో కొనసాగుతున్న తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల గురించి ఆరా తీశారు. - జనతా న్యూస్



2

## సీఎం రేవంత్‌తో అడోబ్

# సీఈవో శంతన్ భేటీ

**హైదరాబాద్ :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని అడోబ్ సీఈవో శంతను నారాయణ్ కలిశారు. హైదరాబాద్‌లో సీఎంతో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ బోర్డు సభ్యుడిగానూ శంతను కొనసాగుతున్న నేపథ్యంలో గ్లోబల్ ట్రెండ్స్, కొత్త అవకాశాలతో రేవంత్‌తో చర్చించారు. ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, గ్రీన్ ఎనర్జీ, ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై చర్చ జరిగింది. ఏఐని సమర్థంగా వినియోగించుకునే విషయంపై శంతను నారాయణ్‌తో రేవంత్ చర్చించారు.



## స్పీకర్ కోర్టులో మరో

# ఇద్దరి భవితవ్యం

## కడియం, దానంలపై తుది విచారణ

## 27,28 తేదీల్లో విచారణకు సిద్ధం





తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారం కీలక దశకు చేరుకొన్నది. ఇప్పటికే 8మంది విషయంలో స్పీకర్ స్పష్టమైన తీర్పును ఇచ్చారు. వీరు పార్టీ మారినట్లుగా ఆధారాలు లేవని స్పీకర్ తీర్పును ఇచ్చారు. ఇప్పుడు మరో ఇద్దరు ఎమ్మెల్యేల వ్యవహారాన్ని తేల్చబోతున్నారు.

# మానవత్వానికే మచ్చ కుమ్మెర ఘటన

## దాడి చేసినవారిని సర్కార్ జైల్లో పెట్టదా?



03

- హంతకుడిని కాపాడే ప్రయత్నం సిగ్గుచేటు
- పాప మీ పదవి అడిగిందా? పైసలడిగిందా?
- కుమ్మెర ఘటన మానవత్వానికే మచ్చ
- న్యాయం జరిగే వరకు పోరాటం ఆపం
- కోటి పరిహారం.. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి
- ఆ కుటుంబానికి ఇల్లు కట్టిస్తం.. కేటీఆర్ హామీ
- నాగర్‌కర్నూల్‌లో బాధితులకు పరామర్శ



# ఇంటర్ పరీక్షలు ప్రారంభం

- ఇంటర్ పరీక్షలకు తొలిరోజు 96.90శాతం హాజరు
- పరీక్ష రాయని విద్యార్థులు 15,903 మంది
- తొలిరోజు పరీక్ష ప్రశాంతం: ఇంటర్‌బోర్డు
- క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపిన అధికారులు

02

# స్పీకర్ కోర్టులో మరో ఇద్దరి భవితవ్యం

**కడియం, దానంలపై తుది విచారణ.. 27,28 తేదీల్లో విచారణకు సిద్ధం**





**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారం కీలక దశకు చేరుకొన్నది. ఇప్పటికే 8మంది విషయంలో స్పీకర్ స్పష్టమైన తీర్పును ఇచ్చారు. వీరు పార్టీ మారినట్లుగా ఆధారాలు లేవని స్పీకర్ తీర్పును ఇచ్చారు. ఇప్పుడు మరో ఇద్దరు ఎమ్మెల్యేల వ్యవహారాన్ని తేల్చబోతున్నారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారం దాఖలైన అనర్హత పిటిషన్లపై విచారణ జరిపేందుకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ఈ నెల 27, 28 తేదీల్లో పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న దానం నాగేందర్, కడియం శ్రీహరి విచారణకు తమ వాదనలను వినిపించడంతోపాటు సాక్ష్యాధారాలను సమర్పించాల్సి ఉంటుందని షెడ్యూల్‌లో పేర్కొన్నారు. స్పీకర్ నేతృత్వంలోని ట్రిబ్యునల్ ఎదుట పిటిషనర్ల తరఫు న్యాయవాదులు అడిగే ప్రశ్నలకు దానం, కడియం సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరలేదని నిరూపించుకోవడానికి అవసరమైన ఆధారాలను సమర్పించాల్సి ఉంటుంది. గత నెల 18న ఈ కేసులో పిటిషనర్ పాడి కౌశిక్‌రెడ్డిని దానం నాగేందర్ తరఫు న్యాయవాదులు ప్రశ్నించారు. 19న కడియం తరఫు లాయర్లు వివేకానందగౌడ్‌ను ప్రశ్నించారు. స్పీకర్ జారీచేసిన విచారణ షెడ్యూల్ ప్రకారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల 27వ తేదీన ఉదయం 11:00 గంటలకు విచారణ ఉంటుంది. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై మధ్యాహ్నం 12:00 గంటలకు విచారణ చేపడుతారు. 28వ తేదీన ఉదయం 11:00 గంటలకు బీఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందగౌడ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ఉంటుంది. ప్రతివాది స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తరఫున సాక్ష్యాధారాలను సేకరిస్తారు.

# సొంత భవనాల్లో రెవెన్యూ కార్యాలయాలు

**తహసిల్, ఆర్డీవో కార్యాలయాల నిర్మాణం**

**అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్,ఫిబ్రవరి25 :** ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శక పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సచివాలయంలోని తన కార్యాలయంలో బుధవారం రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి పొంగులేటి భవనాల్లో కొనసాగుతున్న తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల గురించి ఆరా తీశారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ఆధునీకీకరించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. మొదటి దశలో.. అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండో విడతలో.. శిథిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండేట్లు డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని వివరించారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు.

# కోమలి ఆత్మహత్య ఘటనలో విషాదం

**ప్రేమికుడి తిరస్కరణతోనే ఆత్మహత్య**

**హైదరాబాద్,ఫిబ్రవరి25 :** రాయదుర్గం పరిధిలో ప్రముఖ యూట్యూబర్ కోమలి ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మణికొండ చిత్రపురి కాలనీలో తన మామ ఇంట్లో ఉంటోంది. మల్లారెడ్డి యూనివర్సిటీలో డిగ్రీ చదువుతు.. పార్ట్ టైమ్‌లో యూట్యూబ్ వీడియోలు చేస్తుంది. అయితే.. కోమలి అఖిల్ రెడ్డి అనే యువకుడిని ప్రేమించింది. పలు కారణాల వల్ల వీరిద్దరూ విడిపోయారు. ప్రస్తుతం అఖిల్ అండ్ ఫ్యామిలీ పరారీలో ఉంది. కోమలి ఆత్మహత్యకి ఒకరోజు ముందు కోమలి ఫ్లాట్‌కు అఖిల్ వెళ్లి ఆ యువతితో మాట్లాడాడు. తనను ప్రేమించి.. మరో అమ్మాయితో ప్రేమలో ఉండటాన్ని కోమలి జీర్ణించుకోలేక పోయింది.. ఇద్దరు అమ్మాయిలతో ప్రేమాయణం నడిపించాడు అఖిల్.. ఆత్మహత్యకి ముందు అఖిల్‌కి కోమలి మెసేజ్ చేసింది. ఈ విషయాన్ని తన అక్కకు చెప్పాడు అఖిల్.. అఖిల్ అక్క కోమలి ఫ్లాట్‌కి వెళ్ళి డోర్ కొట్టింది. ఎంతసేపటికీ తీయకపోవడంతో తిరిగి వెళ్లిపోయింది కానీ.. పోలీసులకు సమాచారం ఇవ్వలేదు. ఇదిలా ఉండగా.. కోమలికి ఫ్లాట్‌లో సూసైడ్ లెటర్ లభ్యమైంది. దీన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 'నేను ముందుకు సాగడానికి భయపడుతున్నాను.. ఎందుకంటే అతను తిరిగి వస్తే? వదిలేయాలి అని నాకు తెలుసు. అతను నా వాడు కాదు అని తెలుసు.. అతను నాతో ఉండడానికి కూడా ప్రయత్నించడం లేదు అని తెలుసు.. కానీ నా లోపల చిన్న భాగం ఇంకా ఎదురు చూస్తోంది.. ఇంకా ఆశిస్తోంది.. ఒక రోజు అతను నన్నే ఎంచుకుంటాడని నా మనసు ఊహిస్తోంది. అందుకే ముందుకు సాగడం అసాధ్యంగా అనిపిస్తోంది.. ఎందుకంటే నేను చివరికి వెనక్కి తిరిగి నడిచి వెళ్లిన క్షణంలో.. అతను తిరిగి వచ్చి నన్ను వెతికితే..' అని సూసైడ్ లెటర్‌లో రాసుకొచ్చింది.

# యూట్యూబర్ అన్వేష్ పై లుకౌట్ నోటీసులు

**విదేశాల్లో ఉండడంతో పంజాగుట్ట పోలీసుల వెల్లడి**

**హైదరాబాద్,ఫిబ్రవరి25 :** యూట్యూబర్ అన్వేష్ పై పంజాగుట్ట పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఇటీవల ఆయన విడుదల చేసిన ఒక వీడియోలో అసభ్యకరమైన పదజాలాన్ని ఉపయోగించినట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. సోషల్ మీడియా వేదికగా చేసిన ఆ వ్యాఖ్యలు సమాజంలో వివాదాస్పదంగా మారడంతో కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ వ్యవహారంపై స్పందించిన పంజాగుట్ట పోలీస్ అధికారులు, అన్వేష్ చేసిన వ్యాఖ్యలు చట్టపరంగా అభ్యంతరకరంగా ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఆయన విదేశాల్లో ఉండడంతో దేశంలోకి ప్రవేశించిన వెంటనే అదుపులోకి తీసుకునేలా లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఇటీవల అన్వేష్ తన సోషల్ మీడియా ద్వారా వీడియో విడుదల చేసి.. తనకు రెండు ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లు, రెండు యూట్యూబ్ ఛానల్స్ ఉన్నాయని వెల్లడించారు. ఇందులో ఆయన ప్రధాన అకౌంట్‌ను ఇన్‌స్టాగ్రామ్ బ్లాక్ చేసినట్లు తెలిసింది. దీనిపై కూడా పోలీసులు దృష్టి సారించారు. ఈ కేసు దర్యాప్తు భాగంగా, అన్వేష్‌కు సంబంధించిన అకౌంట్ల వివరాలు, వీడియోల సమాచారం అందించాలని యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ సంస్థలకు పోలీసులు అధికారికంగా లేఖ రాయనున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో చట్టవిరుద్ధ కంటెంట్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన పరిణామాలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# ఇంటర్ పరీక్షలు ప్రారంభం

## ఇంటర్ పరీక్షలకు తొలిరోజు 96.90శాతం హాజరు

**పరీక్ష రాయని విద్యార్థులు 15,903 మంది**

**తొలిరోజు పరీక్ష ప్రశాంతం: ఇంటర్‌బోర్డు**

**క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపిన అధికారులు**



**హైదరాబాద్,ఫిబ్రవరి 25 :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాలకు ఉదయాన్నే చేరుకున్నారు. దీంతో ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది. పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులను ఆయా కళాశాలల సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం 9 గంటలకు ఫస్టియర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. గురువారం నుంచి సెండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 1495 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 9.97 లక్షల మంది పరీక్షలకు హాజరవుతున్నారు. ఇంటర్ పరీక్షలకు హాల్ టికెట్ ఉంటేనే అనుమతిస్తున్నారు. వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్లను పరీక్షకు అనుమతిస్తారు. హాల్‌టికెట్‌పై ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినా ఎంట్రీ ఉంటుంది. ఒక్క హాల్‌టికెట్ వెంట ఉంటే సరిపోతుంది. ఎలాంటి గుర్తింపు పత్రాలు అవసరంలేదు. ఇూజాగా సమాధాన పత్రాల మూల్యాంకనం షెడ్యూల్‌ను ఇంటర్‌బోర్డు ప్రకటించింది. మార్చి 4 నుంచి సంస్కృతం పేపర్ల మూల్యాంకనం ప్రారంభమవుతుంది. మార్చి 15నుంచి మొదటి విడత, మార్చి 18నుంచి రెండో విడత, మార్చి 20 నుంచి మూడో విడత మూల్యాంకనం ప్రారంభమవుతుంది. ఏప్రిల్ రెండో వారంలో ఫలితాలు విడుదల చేస్తారు.

## ఇంటర్ పరీక్షకు 17 నిముషాలు ఆలస్యం

**పరీక్షా కేంద్రానికి అనుమతించని అధికారులు**

**కన్నీరు పెట్టుకున్న విద్యార్థిని శరణ్య**

ఎగ్జామ్ సెంటర్‌కు ఆలస్యంగా రావడంతో ఇంటర్ విద్యార్థినిని పరీక్ష రాసేందుకు అనుమతించలేదు. తన తండ్రి డ్రాప్ చేస్తాడేమోనని ఎదురుచూసి చూసి, చివరకు ఆర్టీసీ బస్సులో రావడంతో ఎగ్జామినేషన్ సెంటర్‌కు 17 నిమిషాలు ఆలస్యంగా చేరుకుంది. ఈ క్రమంలో అధికారులు పరీక్షకు అనుమతించకపోవడంతో.. సెంటర్ గేటు వద్దనే విద్యార్థిని కన్నీళ్లు పెట్టుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా గొల్లపల్లికి చెందిన పిట్ల శరణ్య గొల్లపల్లి-బొప్పాపూర్ రాచర్ల జూనియర్ కళాశాలలో ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నది. బుధవారం ఇంటర్ ఫస్టియర్ ఎగ్జామ్స్ ప్రారంభం కావడంతో తన తండ్రి ఎగ్జామ్ సెంటర్ ఎల్లారెడ్డిపేటలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ దగ్గర దించుతానని చెప్పాడు. అయితే, పని చూసుకుని టైమ్ వరకు వస్తానని వెళ్లిన తండ్రి ఎంత సేపటికీ రాకపోవడంతో.. ఎగ్జామ్‌కు లేటవుతుందని గాబరాగాబరాగా బస్టాండ్‌కు వెళ్లింది. అక్కడ ఆర్టీసీ బస్సు ఎక్కి ఎగ్జామినేషన్ సెంటర్‌కు చేరుకుంది. కానీ అప్పటికే 9.05 గంటలు దాటిపోవడంతో అధికారులు శరణ్యను ఎగ్జామ్ సెంటర్2లోనికి అనుమతించలేదు. దీనిపై శరణ్య కాలేజీ సిబ్బందిని, ఉన్నతాధికారులను సంప్రదించింది. ఈ క్రమంలో తహశీల్దార్ సుజాత ఎగ్జామ్ సెంటర్‌కు చేరుకుని, సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ క్రమంలో శరణ్య 17 నిమిషాలు ఆలస్యంగా ఎగ్జామ్ సెంటర్ వద్దకు వచ్చినట్లుగా అధికారులు నిర్ధారించారు. దీంతో ఆమెను పరీక్షకు అనుమతించలేదు. తమ భవిష్యత్‌కు సంబంధించిన పరీక్షలు రాసేటప్పుడు కచ్చితంగా సమయపాలన పాటించాలని తహశీల్దార్ సూచించారు.





# ఆర్థిక మూలాలు పెంచేలా చేయాలి

**పశుసంవర్ధకశాఖను అభివృద్ధి పరచాలి**

**కొత్త ఆలోచనలతోనే పశుసంవర్ధక శాఖలో మార్పులు**

**బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయండి**

**అధికారులతో మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష**



**హైదరాబాద్,ఫిబ్రవరి25 :** పాడి పరిశ్రమ పరిపూర్ణంగా ముందుకు సాగితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించేలా నివేదికలు తయారు చేయండని మంత్రి సూచించారు. ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వ పథకాలను రూపొందించాలన్నారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి హర్యానా, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పశుసంవర్ధక, పాడి పరిశ్రమలో ఏం చేస్తే సక్సెస్ అవుతామో అధ్యయనం చేయాలన్నారు. ఆరోగ్యకరమైన తెలంగాణను నిర్మిస్తేనే భవిష్యత్ బాగుంటుందని, అందుకోసం స్వచ్ఛమైన పాలు, బలమైన పోషకాలు ఉన్న చికెన్, మటన్, చేపల ఉత్పత్తి చేయాలన్నారు. ఉన్నతాధికారులు, అధికారులు సమన్వయం చేసుకుంటూ బాధ్యతతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని సూచించారు. ఆర్థిక స్వావలంబన లభించే పథకాలను రూపొందించి అమలుచేద్దాం అని అన్నారు.

తెలంగాణకు ఆర్థిక మూలాలు పెంచేలా పశు సంవర్ధకశాఖను అభివృద్ధి పరచాలని మంత్రి వాకిటి శ్రీహరి అధికారులకు దిశానిర్దేశర చేశారు. . కొత్త ఆలోచనలతోనే పశుసంవర్ధక శాఖలో మార్పులు తీసుకురాగలమని మంత్రి వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. పాడి పరిశ్రమ పరిపూర్ణంగా ముందుకు సాగితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని వివరించారు. బడ్జెట్‌లో నిధులు ఎన్ని కేటాయించారనేది కాకుండా ఎంతమేరకు ఖర్చు చేశామనే ఆలోచన చేసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. బ్జడెట్ లో అధిక నిధులు కేటాయించేలా నివేదికలు తయారు చేయాలని అధికారులను మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వ పథకాలను రూపొందించాలని మంత్రి సూచించారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి హర్యానా, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలో పథకాలను డిజైన్ చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. పశుసంవర్ధక, పాడి పరిశ్రమలో ఏం చేస్తే సక్సెస్ అవుతామో అధ్యయనం చేయాల్సిన అవసరముందన్నారు. ఆరోగ్యకరమైన తెలంగాణను నిర్మిస్తేనే భవిష్యత్ బాగుంటుందని మంత్రి వాకిటి శ్రీహరి అభిప్రాయపడ్డారు. అందుకోసం స్వచ్ఛమైన పాలు, బలమైన పోషకాలు ఉన్న చికెన్, మటన్, చేపల ఉత్పత్తి రాష్ట్రంలో జరుగాలని మంత్రి శ్రీహరి అన్నారు. ఉన్నతాధికారులు, అధికారులు సమన్వయం చేసుకుంటూ బాధ్యతతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని మంత్రి వాకిటి స్పష్టం చేశారు.పాడి రంగానికి సంబంధించి అన్ని అంశాలు బ్జడెట్‌లో పొందుపరచాలని, పాల ఉత్పత్తి, అందుకావాల్సిన మౌలిక సదుపాయాలు, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి శ్రీహరి అన్నారు. పాడి పరిశ్రమ బలోపేతం, సమన్వయం కోసం ఐఏఎస్ స్థాయి అధికారిని నియమించుకోవాలని, దానివల్ల పాల ఉత్పత్తిని పెంచుకోవొచ్చని మంత్రి వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. వెటర్నరీ సంస్థల్లో మౌలిక సదుపాయాలు, ఉద్యోగుల సంక్షేమం వంటి అంశాలకు కూడా బ్జడెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం పశువులకు టీకాలు, ఔషధాల సరఫరా జరిగేలా, దానికి బ్జడెట్‌లో కేటాయింపులు ఉండాలని అధికారులకు మంత్రి వివరించారు. గతంలో లాగా కాకుండా పశుసంవర్ధక శాఖను బలోపేతం చేయాలని మంత్రి అధికారులకు వివరించారు. ఈసమీక్ష సమావేశంలో రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, మత్స్య శాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్ ఈంఅ, డైరెక్టర్ గోపీ, డెయిరీ డెవలంప్‌మెంట్ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, పివి నర్సింహరావు వెటర్నరీ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డా.జ్ఞానప్రకాశ్, ఉన్నతాధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో అదుపుతప్పిన శాంతిభద్రతలు

## బాన్సువాడలో శృతిమించిన ఎంఐఎం ఆగడాలు

## కామారెడ్డి, నిజామాబాద్ ఘటనలపై డిజిపికి బిజెపి ఫిర్యాదు

**హైదరాబాద్,ఫిబ్రవరి25 :** తెలంగాణలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని, హిందువులు లక్ష్యంగా దాడులు పెరిగాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. కామారెడ్డి ఘటనలో కాంగ్రెస్ గూండాగిరి బయటపడిందన్నారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డిని రామచంద్రరావు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా కామారెడ్డి, నిమాజాబాద్ జిల్లాల్లో జరిగిన ఘటనలపై డీజీపీకి ఫిర్యాదు చేశారు. అనంతరం రామచంద్రరావు మీడియాతో మాట్లాడుతూ.. కొన్నిరోజుల క్రితం బాన్సువాడలో ఎంఐఎం నేతలు ఆందోళనలు సృష్టించారని తెలిపారు. ఈ ఘటనపై నిరసన తెలిపిన హిందూ యువకులను పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. దాదాపు 27 మంది హిందూ యువకులను జైలుకు పంపారని తెలిపారు. హిందూ కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రామచంద్రరావు మండిపడ్డారు. కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి క్యాంప్ ఆఫీసుపై కాంగ్రెస్ నేతలు దాడి చేసేందుకు యత్నించారని ఆయన అన్నారు. నిజామాబాద్‌లో అడ్వకేట్ కళ్యాణిపై ఎంఐఎం నేతలు దాడి చేశారని ఆరోపించారు. 'నామ్ కే వాస్తే' దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నారని రామచంద్రరావు మండిపడ్డారు. హిందూ ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని రామచంద్రరావు తెలిపారు. చాంద్రాయణ గుట్ట, ముత్యాలమ్మ గుడి, సికింద్రాబాద్‌లో హిందూ ఆలయాలపై దాడులు జరిగాయని పేర్కొన్నారు. వీటిని ప్రోత్సహిస్తున్నది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం వద్దే హోం శాఖ ఉందని.. తెలంగాణలో మరీ ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయని ఆయన విమర్శలు గుప్పించారు. పోలీసులు అరెస్ట్ చేసిన హిందూ యువకులను వెంటనే విడుదల చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని రామచంద్రరావు డిమాండ్ చేశారు.

# సిఐడి నుంచి సైబరాబాద్‌కు రెండు జాగిలాలు

## 18కి చేరిన జాగిలాల సంఖ్య

**హైదరాబాద్,ఫిబ్రవరి25 :** తెలంగాణ రాష్ట్ర సిఐడి నుంచి రెండు పోలీస్ కేనైన్‌లు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు రిపోర్ట్ చేసినట్లు సిఎస్‌డబ్ల్యూ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ హనుమంతరావు తెలిపారు. ఈ రెండు కేనైన్‌లతో కలిపి ప్రస్తుతం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న పోలీస్ జాగిలాల మొత్తం సంఖ్య 18కి చేరిందన్నారు. వీటిలో పేలుడు పదార్థాల గుర్తింపుకు 12, మాదకద్రవ్యాల గుర్తింపుకు 2, ట్రాకర్ జాగిలాలు 4 ఉన్నాయని చెప్పారు. సిఐడి నుంచి రిపోర్ట్ చేసిన కేనైన్‌లలో 'రానా' (బెల్జియన్ మాలినోయిస్, 4 ఏళ్లు), 'రాడో' (లాబ్రడార్, 10 ఏళ్లు) ఉన్నాయని వెల్లడించారు. నేరాల ఛేదన, పేలుడు పదార్థాల గుర్తింపు, ట్రాకింగ్ వంటి కీలక విధుల్లో ఈ కేనైన్‌లు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని ఏడీసీపీ తెలిపారు. బీడీ టీం ఆర్ఐ నాగరాజు సారథ్యంలో, ఆర్ఎస్ఐ వెంకటేష్ సహకారంతో ఈ కేనైన్‌ల సేవలు మరింత సమర్థంగా వినియోగంలోకి వస్తాయని పేర్కొన్నారు. పోలీస్ కేనైన్‌లను విధుల ప్రకారం విభజించారని తెలిపారు. పేలుడు పదార్థాల గుర్తింపు కేనైన్‌లు ప్రముఖుల కార్యక్రమాలు, ప్రజా ప్రతినిధుల సమావేశాలు, యాంటీ సబోటాజ్ చెకింగ్, బెదిరింపు కాల్స్ వంటి సందర్భాల్లో ఉపయోగపడుతున్నాయని వివరించారు. ట్రాకర్ కేనైన్‌లు నిందితులను గుర్తించడం, మిస్సింగ్ వ్యక్తులు లేదా వస్తువులను వెతకడం, సాక్ష్యాలు కనుగొనడంలో దర్యాప్తుకు సహాయపడుతున్నాయన్నారు. నార్కోటిక్ కేనైన్‌లు గంజాయి, కొకైన్, మెతాంఫెటమైన్, ఓపియం, ఎండీఎంఏ, హెరాయిన్ వంటి మాదకద్రవ్యాలను గుర్తించడంలో కీలకంగా పనిచేస్తున్నాయన్నారు. సైబరాబాద్ పోలీస్ కే9 స్క్వాడ్ విభాగం జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ప్రతిభ చాటుతోందని తెలిపారు. నార్కోటిక్ కేటగిరీకి చెందిన కేనైన్ 'తేజ' 2024-25లో రాంచీలో జరిగిన 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో కాంస్య పతకం సాధించడంతో పాటు, హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్‌లో కూడా కాంస్య పతకం గెలుచుకుందన్నారు. పేలుడు పదార్థాల గుర్తింపు కేటగిరీకి చెందిన కేనైన్ 'రీనా' తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ 2024లో హైదరాబాద్‌లో, అలాగే 2025లో వరంగల్‌లో జరిగిన పోటీల్లో కాంస్య పతకాలు సాధించిందని పేర్కొన్నారు. బ్రీడ్‌ల వారీగా లాబ్రడార్ బ్రీడ్‌కు చెందిన కేనైన్‌లు ఎక్కువగా ఉండగా, డోబర్‌మాన్, బెల్జియన్ మాలినోయిస్ బ్రీడ్‌ల కేనైన్‌లు కూడా సేవలందిస్తున్నాయి. లాబ్రడార్ బ్రీడ్ కెనడా మూలాలు కలిగి బ్రిటన్‌లో అభివృద్ధి చెందినదిగా, డోబర్‌మాన్ జర్మనీకి చెందినదిగా, బెల్జియన్ మాలినోయిస్ బెల్జియంకు చెందిన ప్రత్యేక శిక్షణ బ్రీడ్ అని తెలిపారు.

# జగద్గిరిగుట్టలో 14 తులాల బంగారం అపహరణ

## పక్కా ఆధారాలతో నిందితుడి అరెస్టు

**హైదరాబాద్,ఫిబ్రవరి25 :** బయటకు వెళ్తూ ఇంటి తాళం చెవిని దాచిన చోటే దొంగకు దొరకడంతో.. పని సులువైందనుకున్నాడో దొంగ. అదను చూసి ఇంట్లోకి ప్రవేశించి 14 తులాల బంగారు ఆభరణాలను దోచి ఉడాయించాడు. ఈ ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మబండలో వెలుగుచూసింది. జగద్గిరిగుట్ట డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీకి చెందిన రేకపల్లి లక్ష్మి (63) ఈ నెల 23న సాయంత్రం 4.30 గంటల సమయంలో ఇంటికి తాళం వేశారు. ఆ తాళం చెవిని తలుపు పక్కనే ఉన్న డ్రమ్ కింద దాచి బయటకు వెళ్లారు. అయితే ఆమె తాళం దాస్తున్న విషయాన్ని అదే కాలనీకి చెందిన పత్రో శంకర్ (36) గమనించాడు. ఆమె వెళ్లగానే నిందితుడు డ్రమ్ కింద ఉన్న తాళంతో తలుపులు తీసి లోపలికి ప్రవేశించాడు. టీవీ టేబుల్‌పైనే ఉన్న అల్మారా తాళం చెవులతో లాకర్‌ను తెరిచి అందులోని సుమారు 14 తులాల బంగారు నగలను దొంగిలించి పరారయ్యాడు. అదే రోజు సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకున్న లక్ష్మి దంపతులు, అల్మారా తెరిచి ఉండటం చూసి ఆందోళన చెందారు. నగలు పోయినట్లు గుర్తించి వెంటనే జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు, సాంకేతిక ఆధారాల లతో నిందితుడు పత్రో శంకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు దొంగతనం విషయమై అంగీకరించాడు. అతని వద్ద నుంచి ఒక బంగారు హారం, నల్లపూసల గొలుసు, మూడు పొరల గొలుసు, లాకెట్ ఉన్న గొలుసు, నాలుగు ఉంగరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# మానవత్వానికే మచ్చ కుమ్మెర ఘటన

- దాడి చేసినవారిని సర్కార్ జైల్లో పెట్టదా?
- హంతకుడిని కాపాడే ప్రయత్నం సిగ్గుచేటు
- పాప మీ పదవి అడిగిందా? పైసలడిగిందా?
- కుమ్మెర ఘటన మానవత్వానికే మచ్చ
- న్యాయం జరిగే వరకు పోరాటం ఆపం
- కోటి పరిహారం.. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి
- ఆ కుటుంబానికి ఇల్లు కట్టిస్తం.. కేటీఆర్ హామీ
- నాగర్‌కర్నూల్‌లో బాధితులకు పరామర్శ



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 25 :** కుమ్మెరలో పసిగుడ్డు మృతి ఘటన మాటలకు అందని మహా విషాదమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. 'ఆ పసిగుడ్డు ఏం అడిగింది. మీరు ఎక్కిన గద్దె అడిగిందా? మీరు మూటగట్టుకున్న ముల్లెలు అడిగిందా? తెలంగాణ సభ్య సమాజం తలదించుకునే ఘటన ఇది' అంటూ కన్నెర్రజేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో కుమ్మెర బాధితులకు అండగా బుధవారం ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో పాల్గొన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన ధర్నాలో ప్రభుత్వం, పోలీసు యంత్రాంగంపై కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ తల్లి.. దేవుడి దర్శనం అడిగిన పాపానికి.. జరిగిన ఈ దాడి మానవత్వానికే మచ్చ అని ఆవేదన వ్యక్తంచేశారు.

తెలంగాణ సమాజమే తలదించుకునే దుర్మార్గ ఘటన కుమ్మెరలో జరిగిందని వాపోయారు. 'దర్శనానికి పోతా అంటే కులం పేరుతో దూషించడమే కాకుండా గణేశ్‌పై 25 మంది దాడిచేసి తన్నినచోట తన్నకుండా తన్ని ఆ తమ్ముడిని ఇబ్బందులు పెడితే.. అన్నా ఈ పసిగుడ్డు ముఖం చూసి అయినా విడిచి పెట్టండి అన్నా.. మావోడు ఒక్కడే ఉన్నాడు.. మీరు 20 మంది ఉన్నరు.. అని మౌనిక తన పసి బిడ్డను కాళ్ల ముందల పెట్టి వదిలిపెట్టండని ప్రాధేయపడిందని.. అయినా దుర్మార్గుడు, మానవ మృగంలాంటి మనిషి.. వాడెవడో చెత్త నా కొడుకు కాలితో తంతే ఆ శిశువు చనిపోయింది' అని ఆవేదన వ్యక్తంచేశారు. 'ఇలాంటి మానవ మృగాలను శిక్షించాల్సిన పోలీసులు ఏం చేస్తున్నరని నేను అడుగుతున్నా.. 'మా బిడ్డ మీద దాడి జరిగింది.. మా మీద దాడి జరిగింది' అని గణేశ్, మౌనిక ఫిర్యాదు ఇవ్వడానికి పోలీస్‌స్టేషన్‌కు పోతే.. 'లేదు లేదు.. మీరు సరిగా రాయలేదు' అని అన్నాడట ఓ పోలీస్ ఆయన.. నేను అడుగుతున్నా ఆ పోలీస్ అధికారిని. ఈ ఉద్యోగం ఇచ్చింది తెలంగాణ రాష్ట్రం. నీకు జీతం ఇచ్చేది ఈ రాష్ట్ర ప్రజలే. రేవంత్‌రెడ్డో.. ఆయన తొత్తులో కాదు. నువ్వు సేవ చేయాల్సింది బాధితులకు.. ఎవరి మీదైతే దాడి జరిగిందో వాళ్లొచ్చి నీకు ఫిర్యాదు చేస్తే కైంప్లైంట్ సరిగ్గా లేదని అంటావా? సుమోటోగా తీసుకోవాలి. తప్పు జరిగితే నీ అంతట నీవు సుమోటోగా కేసు తీసుకోవాలి.

వాళ్లు షికాయత్ చేసే అవసరం కూడా ఇవ్వద్దు. కానీ నువ్వేం చేసినవ్? బాధితులు వచ్చి నీకు ఫిర్యాదు చేస్తే సిగ్గు లేకుండా అధికార పార్టీ నాయకులకు ఫోన్ చేస్తావా? అయ్యా నీ మీద కైంప్లైంట్ వచ్చింది. మీరు వచ్చి కౌంటర్ కైంప్లైంట్ ఇవ్వండి అని చెప్పి నువ్వే వాళ్లను ప్రేరేపించి వేసుకున్న యూనిఫామ్‌కు విలువ లేకుండా.. చేస్తున్న ఉద్యోగానికి విలువ లేకుండా.. పోలీసు అనే గౌరవాన్ని కోల్పోయే విధంగా నువ్వు వాళ్లను కాపాడే ప్రయత్నం చేస్తున్నవ్' అని నిప్పులు చెరిగారు. 'ఇవాళ పసిపాప చనిపోతే పెట్టాల్సింది హత్య కేసు కాదా? ఆ 8 మంది ఎవరైతే ఉన్నారో వాళ్లను జైల్లో పెట్టొద్దా? సిగ్గుందా? ఈ నాగర్‌కర్నూల్ పోలీస్ యంత్రాంగానికి అని నేను అడుగుతున్నా? ఇవాళ రోడ్డెక్కి ఆ బిడ్డ చనిపోయి ఇంకా మూడ్రోజులు కూడా కాలే.. ఆ తల్లి ఇవాళ బిడ్డకు పాలియ్యాల్సిన టైంలో కన్నీళ్లతో ఇక్కడ రోడ్డెక్కి అంబేద్కర్ సాక్షిగా చౌరస్తాలో కూర్చుంటే.. ఇక్కడి స్థానిక యంత్రాంగం ఆ బిడ్డతో పాటు రాజ్యాంగాన్ని ఖననం చేసింద్రు' అని ధ్వజమెత్తారు. 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్ర హం సాక్షిగా ఆ తల్లి ఏం అడుగుతుంది? న్యాయమే కదా?' అని నిలదీశారు. 'నేను అడిగిన చంద్రకళను.. అమ్మా.. మీ కుటుంబానికి మేము అండగా ఉంటాం.. ఇల్లు కట్టిస్తాం అంటే ఆమె ఏమన్నదో తెలుసా? అది తర్వాత సంగతి అన్నా.. ముందు వాళ్లకు శిక్ష పడేటట్టు చేయిండ్రి.. మీరు అసెంబ్లీలో మాట్లాడుండ్రి.. రాష్ట్రం దృష్టికి తీసుకుపోండ్రి.. బిడ్డను కోల్పోయిన ఆ తల్లికి.. తండ్రికి న్యాయం చేయింఢ్రని వేడుకున్నది' అని తెలిపారు. 'ఇంతకుమించి ఏం అడగాలి వాళ్లు? ఏం తప్పు చేసింది ఆ పిల్ల? రెండు నెలల పసి గుడ్డుకు కులం తెలుసా? మతం తెలుసా? అధికారం తెలుసా? ఏం తెలుసు? మనిషి పుట్టాక పుట్టేది కులం.. మనిషి పుట్టాక పుట్టేది మతం.. ఇవాళ దానికోసం మనుషులను చిన్నచూపు చూసి.. దేవుడి దర్శనానికి రాకుండా చేసి, వారి మీద దాడి చేసి.. మళ్లీ వారి మీదనే కేసులు పెట్టి చివరికి రోడ్డుమీద కూర్చునే పరిస్థితి తెచ్చింద్రు. ఆ తల్లిదండ్రులు, ఆ కుటుంబాన్ని రోడ్డుమీదికి తెచ్చిన వ్యవస్థను చూసి ఈ తెలంగాణ సమాజం సిగ్గుతో తలదించుకోవాలి. ఇవాళ రాజకీయం మాట్లాడటానికో.. రాజకీయం చేయడానికో నేనిక్కడికి రాలేదు' అని భావోద్వేగానికి లోనయ్యారు.

# జీనుగురాలలో పల్లె ప్రకృతి వనంలో 200 చెట్ల నరికివేత

## ప్రకృతి వనాలపై పగబట్టడం దుర్మార్గమైన చర్య అన్న కెటిఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి 25 :** కాంగ్రెస్ కబంద హస్తాల్లో చిక్కుకుని రెండేళ్లుగా విలవిలలాడుతున్న తెలంగాణలో మనషులనే కాదు.. చివరికి పచ్చని చెట్లను కూడా బతకనివ్వడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రతి పల్లెలో పచ్చదనం ఉండాలనే మహోన్నత లక్ష్యంతో కేసీఆర్ నిర్మించిన ప్లలె ప్రకృతి వనాలపై కూడా పగబట్టడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. మహబూబ్ నగర్‌లోని దేవరకద్ర మండలం జీనుగురాలలో పల్లె ప్రకృతి వనంలోని 200 చెట్లను కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులే నిర్దాక్షిణ్యంగా నరికివేయడం దారుణమని కేటీఆర్ విమర్శించారు. పదేళ్లపాటు ఆహ్లాద వాతావరణంలో కళకళలాడిన ప్లలెలను అన్నిరకాలుగా ధ్వంసం చేస్తున్న కాంగ్రెస్ నిజస్వరూపం రోజుకో రూపంలో బయటపడుతోందని తెలిపారు. ఇప్పటికే చెక్ డ్యామ్‌లను పేల్చివేస్తున్నారని.. చెరువులను చెరబట్టారని.. వ్యవసాయాన్ని కుప్పకూల్చారని.. కులవృత్తులను కాలరాశారని పేర్కొన్నారు. ఇప్పుడు నీడనిచ్చే చెట్లను కూడా అడ్డంగా నరికేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే ఈ దుశ్చర్యకు పాల్పడిన ప్రతి ఒక్కరిపై కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. 'పల్లె కన్నీరు పెడుతుందో' అని మరోసారి పాడుకునే దుస్థితి తెచ్చిన కాంగ్రెస్ పార్టీపై తెలంగాణలోని ప్రతి గ్రామం తిరగబడే రోజు దగ్గర్లోనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

# సున్నం చెరువు ఎఫ్టీఎల్ పరిధి 2014లోనే నిర్ణయం

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్,ఫిబ్రవరి25 :** హైదరాబాద్ లోని మాదాపూర్ లో ఉన్న సున్నం చెరువు ఎఫ్టీఎల్ పరిధిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు . సున్నం చెరువు ఎఫ్టీఎల్ పరిధి 2014లోనే నిర్ణయించబడిందని స్పష్టం చేశారు. ఒకసారి ఫిక్స్ చేసిన ఎఫ్‌టీఎల్ పరిమితుల్లో మార్పులు, చేర్పులు ఉండవని వెల్లడించారు రంగనాథ్.ఎఫ్‌టీఎల్ హద్దులను 5 ఎకరాలు మినహాయించి మార్చుతున్నారన్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపణలు నిరాధారమని ఖండించారు. హైకోర్టు ఆదేశాల మేరకే సున్నంచెరువు ఎఫ్టీఎల్ పరిధిలో పనులు జరుగుతున్నాయని అన్నారు. సున్నం చెరువు దగ్గర గతంలో వేసిన ఫెన్సింగ్‌లో ప్రభుత్వ భూమి కలిసివున్నా, అది ఎఫ్‌టీఎల్‌కు వర్తించదని అన్నారు రంగనాథ్. చెరువు చెంత ప్రభుత్వ భూమి ఉంటే స్వాధీనం చేసుకుని పార్కులు, ప్లే ఏరియాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.మాదాపూర్‌లోని తమ్మిడికుంట సహా మొదటి విడతలో చేపట్టిన 6 చెరువుల దగ్గర ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు రంగనాథ్. గతంలో హైడ్రా చర్యలకు సహకరించిన ఎమ్మెల్యే అకస్మాత్తుగా విమర్శలకు దిగడం ఆశ్చర్యకరమని అన్నారు.కూకట్‌పల్లి జోన్‌లో భూముల విలువ ఎక్కువగా ఉండటం వల్లే ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. హైడ్రాకు వచ్చిన మొత్తం ఫిర్యాదుల్లో సుమారు 40శాతం కూకట్‌పల్లి జోన్ నుంచే వచ్చాయని వెల్లడించారు.చెరువులు, నాలాలు, పార్కులు, ప్రజావసర స్థలాలు, ప్రభుత్వ భూములను కాపాడటం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఏ ఒక్కరి పక్షాన కాకుండా ప్రజలందరికీ ఉపయోగపడేలా హైడ్రా చర్యలు ఉంటాయని..ఇప్పటివరకు 1,240 చోట్ల ఆక్రమణలు తొలగించి 1,310 ఎకరాల ప్రభుత్వ భూమి రక్షించామని అన్నారు.

# వేర్వేరు ప్రాంతాల్లో ప్రేమ జంట ఆత్మహత్య

**వనపర్తి, ఫిబ్రవరి 25 :** వనపర్తి జిల్లాకు చెందిన ప్రేమ జంట వేర్వేరు ప్రాంతాల్లో ఆత్మహత్యకు పాల్పడిన ఘటన విషాదం నింపింది. వనపర్తి జిల్లా పానగల్ మండలం అన్నారం గ్రామానికి చెందిన కేత్రావత్ వసంత అనే యువతి బాసర ఐఐటీ హాస్టల్‌లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది.వనపర్తి మండలం అప్పయ్య పల్లి శివారులోని కిర్యా తండా చెందిన గణెళిష్ కూడా ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. ఈ ఇద్దరు చనిపోవడానికి ప్రేమ వ్యవహారమే కారణంగా పోలీసులు భావిస్తున్నారు. వసంత, గణెళిశ్.. ఇద్దరూ బంధువులు అని తెలిసింది. వసంత ఇంజినీరింగ్ సెకండియర్ చదువుతుంది. వసంత హాస్టల్ గదిలో ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసి పోలీసులు స్పాట్ కు వెళ్లారు. వసంత మృతదేహాన్ని భైంసా అసుపత్రికి తరలించారు. వసంత తల్లిదండ్రులకు కాల్ చేసి విషయం చెప్పారు. భైంసా ఆసుపత్రి ముందు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హాస్టల్?లో రూమ్?మేట్స్?ను, ఐఐటీ క్యాంపస్?లో వసంత ఫ్రెండ్స్ ను పోలీసులు ఆమె గురించి ఆరా తీశారు. వసంత ప్రేమలో ఉందనే విషయం మాత్రం పోలీసులు విచారణలో స్పష్టమైంది. గణెళిష్, వసంత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.

# తెలంగాణ ఎప్‌సెట్ పరీక్షపై కన్వీనర్‌తో టి-సాట్ స్పెషల్ లైవ్

**హైదరాబాద్,ఫిబ్రవరి25 :** మే నెలలో నిర్వహించే ఎప్ సెట్ పోటీ పరీక్షకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు టి-సాట్ నెట్వర్క్ ఈ నెల 26వ తేది గురువారం రోజు ప్రత్యేక లైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. లైవ్ కార్యక్రమంలో తెలంగాణ ఎప్ సెట్ కన్వీనర్ కె.విజయ్ కుమార్ రెడ్డి పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులకు పలు సలహాలు-సూచనలు అందించనున్నారు. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు ఇంజనీరింగ్, అగ్రికల్చర్, కోర్సులలో చేరేందుకు తెలంగాణ ప్రభుత్వం కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ మే 13, 14 తేదిల్లో నిర్వహించనుంది. కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ లో మెరుగైన ర్యాంకు సాధించేందుకు తోడ్పాటుగా టి-సాట్ నెట్వర్క్ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. టి-సాట్ నిపుణ ఛానల్ లో ఉదయం 11 నుండి 12 గంటల వరకు జరిగే లైవ్ కార్యక్రమంలో పాల్గొనే కన్వీనర్ విజయ్ కుమార్ విద్యార్థుల సందేహాలకు సమాధానం ఇవ్వడంతో పాటు సలహాలు అందించనున్నారు. ఎప్ సెట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు వారి తల్లిదండ్రులు 040-23556037, 23553473 టోల్ ఫ్రీ నెం.1800 425 4038 నెంబర్లకు కాల్ చేయాలని టి-సాట్ నెట్వర్క్ కోరింది. ఇప్పటికే ఎప్ సెట్ పరీక్ష కోసం టి-సాట్ నెట్వర్క్ నాలుగు గంటల పాఠ్యంశాల ప్రసారాలను కొనసాగిస్తున్న విషయం పాఠకులకు విదితమే. తెలంగాణ విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్ష మరియు పోలీసు శాఖలో భాగమైన ఉమెన్ సేఫ్టీ వింగ్ సంయుక్తంగా 'చైల్డ్ సేఫ్టీ' పేరుతో గురువారం ఉదయం 11 గంటలకు ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమం కొనసాగనుంది. పిల్లల రక్షణ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, పిల్లలకు ఇబ్బందులు ఎదురైతే ఎవరిని సంప్రదించాలి, విద్యార్థి దశలో ఎటువంటి విషయాల జోలికి వెళ్లకూడదు అనే తదితర ప్రధాన అంశాలపై విద్యార్థులను చైతన్య పరిచే కార్యక్రమం టి-సాట్ విద్య ఛానల్ లో ఉదయం 11 నుండి 12 గంటల వరకు ప్రసారమౌతుంది. విద్యార్థినీ, విద్యార్థులు తమ సందేహాలు-సమాధానాల కోసం 040-2354 0326, 2354 0726 టోల్ ఫ్రీ నెం.1800 425, 4039 నెంబర్లకు కాల్ చేయాలి. టి-సాట్ నెట్వర్క్ ఈ మేరకు సూచించింది.

# ఎప్‌స్టీన్‌ను కలవడం తప్పే

## మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ ఆవేదన



**న్యూయార్క్:** మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకులు బిల్ గేట్స్ మరోసారి వార్తల్లో నిలిచారు. అమెరికా కోర్టు ఇటీవల విడుదల చేసిన జెఫ్రీ ఎప్‌స్టీన్ పత్రాల్లో బిల్ గేట్స్ పేరు ఉండటం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ విషయమై ప్రపంచ టెక్ దిగ్గజం గేట్స్ మరోసారి స్పష్టత ఇచ్చారు. ఇప్పటికే ఎప్‌స్టీన్‌తో తనకున్న సంబంధాలపై స్పందించిన ఆయన.. తాజాగా ఆ రహస్య ఫైళ్ల గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా గేట్స్ ఫౌండేషన్ సిబ్బందికి క్షమాపణలు చెప్పారు. కానీ తాను ఏనాడూ చట్టవిరుద్ధ పనులు చేయలేదని పేర్కొన్నారు. లైంగిక నేరగాడు ఎప్‌స్టీన్‌తో గతంలో తనకున్న సంబంధాలపై స్పందిస్తూ గేట్స్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తన దాతృత్వ సంస్థ 'బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్' ఉద్యోగులతో నిర్వహించిన ఒక ప్రత్యేక భేటీ సందర్భంగా.. ఈ అంశంపై బహిరంగంగా క్షమాపణలు చెప్పారు. ఎప్‌స్టీన్‌తో సమయం గడపడం తన జీవితంలో చేసిన అతిపెద్ద తప్పు అని ఆయన అంగీకరించారు. అలాగే రష్యన్ అమ్మాయిలతో సంబంధాలున్నాయంటూ తనపై వస్తోన్న ఆరోపణలపైనా గేట్స్ స్పష్టతనిచ్చారు. ఈ సమావేశంలో గేట్స్ తన తప్పును ఒప్పుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారని వాల్ స్ట్రీట్ జర్నల్ తన కథనంలో రాసుకొచ్చింది. ఇక.. ఎప్‌స్టీన్‌తో తన సంబంధాలపై గేట్స్ ప్రస్తావిస్తూ.. 2011-14 మధ్య కాలంలో ఎప్‌స్టీన్‌ను పలుమార్లు కలిసినట్టు అంగీకరించారు. అయితే.. ఆ సమయంలో అతడికున్న క్రిమినల్ బ్యాక్‌గ్రౌండ్ గురించి అంత లోతుగా తనకు తెలియదన్నారు. తన మాజీ భార్య మెలిండా గేట్స్ మొదటి నుంచీ ఎప్‌స్టీన్ విషయంలో తనను హెచ్చరించిందని.. ఆ విషయంలో మెలిండాకు క్రెడిట్ ఇవ్వాల్సిందేనని పేర్కొన్నారు గేట్స్. ప్రస్తుతం జరుగుతున్న చర్చలను బట్టిచూస్తే.. నాడు తాను చేసిన పొరపాటు నేడు వందల రెట్లు పెద్దదిగా కనిపిస్తోందని ఆయన ఆవేదన చెందారు. 'ఎప్‌స్టీన్‌తో సమయం గడపడం నాడు నేను చేసిన అతిపెద్ద తప్పు. గేట్స్ ఫౌండేషన్ కార్య నిర్వాహకులను అతడి సమావేశాలకు తీసుకురావడమూ తప్పే. నా పొరపాటు వల్ల ఈ వివాదంలో ఇరుక్కున్న ప్రతి ఒక్కరికీ నేను క్షమాపణలు చెబుతున్నాను. మా ఫౌండేషన్ విలువలకు, లక్ష్యాలకు ఇది పూర్తిగా విరుద్ధం' అని గేట్స్ చెప్పినట్టు తెలిపింది. ఫౌండేషన్ ప్రతిష్ఠ చాలా సున్నితమైనదని.. ఇలాంటి సంఘటనలు తమతో కలిసి పనిచేసే ప్రజల నిర్ణయంపై తీవ్ర ప్రభావం చూపుతాయని టెక్ దిగ్గజం ఆందోళన వ్యక్తం చేశారని అందులో పేర్కొంది. అమెరికా న్యాయ శాఖ ఇటీవల విడుదల చేసిన పత్రాల్లో.. ఎప్‌స్టీన్ రాసిన కొన్ని ఇ-మెయిల్ డ్రాఫ్టులు వెలుగులోకి వచ్చాయి. అందులో బిల్ గేట్స్‌కు డ్రగ్స్ సరఫరా చేయడం సహా రష్యన్ అమ్మాయిలతో సంబంధాలు ఏర్పాటు చేసేందుకు తాను సహకరించానని ఎప్‌స్టీన్ పేర్కొన్నాడు. ఈ ఆరోపణలను నాటి నుంచీ గేట్స్ ఖండిస్తూనే ఉన్నారు. తాను ఎలాంటి చట్టవిరుద్ధమైన పనులు చేయలేదని స్పష్టం చేశారు. ఆ ఫొటోల్లో తన పక్కన ఉన్న మహిళలు ఎప్‌స్టీన్ సహాయకులు మాత్రమేనని.. కావాలనే వారి ముఖాలకు మాస్క్ వేశారన్నారు. అలాగే ఎప్‌స్టీన్ వేధింపులకు గురైన బాధితులతో తాను ఏనాడూ సమయం కేటాయించలేదని గేట్స్ చెప్పుకొచ్చారు.

# గతం కన్నా ధృడంగా అమెరికా ఆర్థిక వృద్ధి

## స్టేట్ ఆఫ్ ది యూనియన్ కార్యక్రమంలో ట్రంప్ ప్రసంగం



**వాషింగ్టన్ :** అమెరికా గతంలో కన్నా దృఢంగా, మెరుగ్గా, సుసంపన్నంగా మారిందని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇది అమెరికాకు స్వర్ణయుగం అని ఆయన వెల్లడించారు. మంగళవారం స్టేట్ ఆఫ్ ది యూనియన్ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ.. ఇది చారిత్రాత్మక కాలంగా అభివర్ణించారు. తన పరిపాలన ప్రయాణం.. యుగాలకు మలుపుగా ఉంటుందని తెలిపారు. దేశ ఆర్థికాభి వృద్ధి పరుగులు పెడుతుందన్నారు. భవిష్యత్తులో దేశాన్ని మరింత మెరుగు పరుస్తామని ట్రంప్ విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే జాతీయ పునరుజ్జీవం, ఆర్థిక వృద్ధితోపాటు ప్రపంచ ప్రభావంపై దృష్టి సారించినట్లు డొనాల్డ్ ట్రంప్ వివరించారు. ప్రపంచ స్థాయిలో అమెరికా మెరుగుపడిందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల వరకు అమెరికా సాదాసీదాగా ఉండేదని.. కానీ ప్రస్తుతం ప్రపంచంలోనే అగ్ర భాగాన నిలిచిందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం.. ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్‌ను పురుషుల హాకీ ఒలింపిక్స్ విజేత కానర్ హెల్లెబ్యూక్‌కు ప్రదానం చేయనున్నట్లు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. గత తొమ్మిది మాసాల్లో అమెరికాలోకి ప్రవేశించిన అక్రమ వలసదారులు శాతం సున్నాకు చేరిందని పేర్కొన్నారు. 2028లో ఒలింపిక్స్‌కు అమెరికా వేదిక కానుందని ప్రకటించారు. ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రభుత్వాన్ని నిర్మిస్తున్నామని ప్రజలకు భరోసా ఇచ్చారు. పౌరుల సంక్షేమానికే తమ తొలి ప్రాధాన్యమన్నారు. బిగ్ బ్యూటిఫుల్ బిల్‌తో అమెరికన్లకు ఉపశమనం కలిగిందన్నారు. అలాగే సరిహద్దు భద్రత, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా పూర్తిగా నిరోధించామని ట్రంప్ చెప్పారు. దేశంలోని ఆర్థిక అంశాల ను సైతం ఈ సందర్భంగా ట్రంప్ ప్రస్తావించారు. గ్యాస్ ధరలు తగ్గించామని.. ఆ తర్వాత అంటే.. మూడు నెలల్లో యూఎస్ ఆర్థిక వ్యవస్థ పుంజుకుందన్నారు. తమ కొత్త స్నేహితుడు, భాగస్వామి అయిన వెనిజులా నుంచి 80మిలియన్ బ్యారెళ్ల చమురును తీసుకున్నామని ఆయన వివరించారు. ఇదంతా ఆ దేశ నాయకుడు నికోలస్ మదురోను పదవీచ్యుతుడిని చేసిన నాటినుంచి నేటివరకు ఇది చోటు చేసుకుందన్నారు. దాంతో అమెరికా చమురు ఉత్పత్తి రోజుకు 60 వేల బ్యారెళ్ల మేర పెరిగిందని సోదాహరణగా విపులీకరించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో చేసిన ప్రతిజ్ఞ.. డ్రిల్, బేబీ, డ్రిల్‌ను ట్రంప్ ఉటంకించారు. వాషింగ్టన్ డీసీలోని క్యాపిటల్ హిల్‌లో ఉభయసభలను ఉద్దేశించి ఆయన అతి సుదీర్ఘ ప్రసంగం చేశారు. సుమారు గంటా 50 నిమిషాల పాటు ట్రంప్ మాట్లాడారు. తన ప్రసంగాల్లో ఇదే అతిసుదీర్ఘమైందిగా రికార్డుకెక్కింది. 2000 సంవత్సరంలో అప్పటి అధ్యక్షుడు బిల్ క్లింటన్ అత్యధికంగా 90 నిమిషాల పాటు మాట్లాడారు. ఇప్పుడు ఆ రికార్డును ట్రంప్ బ్రేక్ చేశారు. గత ఏడాది మార్చిలో కూడా ట్రంప్ సుమారు 100 నిమిషాల పాటు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన విషయం తెలిసిందే. ట్రంప్ తన ప్రసంగంలో ఎక్కువగా ఆర్థిక ఎజెండా గురించి ప్రస్తావించారు. ఇక ఇరాన్ అంశంలో వార్నింగ్ ఇచ్చారు. వాస్తవానికి ఆ సమస్యను దౌత్యం ద్వారా పరిష్కరించేందుకు ఇష్టపడుతున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. కానీ అణ్వాయుధాలను సమీకరిస్తున్న ఇరాన్ వైఖరిని మాత్రం ట్రంప్ ఖండించారు. న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్‌ను ఇరాన్ విరమించుకోవాలన్నారు. అమెరికాను తాకే క్షిపణులను ఇరాన్ డెవలప్ చేస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు. కానీ దీనిపై ఆయన తన ప్రసంగంలో ఎటువంటి ఆధారాలను బయటపెట్టలేదు. యురోప్‌కు ప్రమాదంగా మారే కొన్ని మిస్సైల్స్‌ను ఇప్పటికే ఇరాన్ డెవలప్ చేసిందన్నారు. ఇతర దేశాల్లో ఉన్న అమెరికా బేస్‌లను కూడా టా÷-గ్గ÷ట్ చేసే రేంజ్ ఇరాన్‌కు ఉందన్నారు. ఇక అమెరికా భూభాగానికి చేరుకునే స్థాయికి తగ్గ క్షిపణులను కూడా ఇరాన్ అభివృద్ధి చేస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. మిడిల్ ఈస్ట్‌పై ట్రంప్ ఎక్కువగా ఫోకస్ చేయడం వల్ల.. ఇరాన్‌తో యుద్ధానికి ఆ దేశం సిద్ధం అవుతుందేమో అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే తాము ఇచ్చిన డిమాండ్లను ఒకవేళ ఇరాన్ అంగీకరించకపోతే, అప్పుడు ట్రంప్ అనుకున్నంత పనిచేసే అవకాశాలు ఉన్నాయి. గత ఏడాది ఇరాన్ అణ్వాయుధ కేంద్రాలపై దాడి చేశామని, ఆ దాడి వల్ల ఆ దేశ న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్ స్తంభించినట్లు ట్రంప్ చెప్పారు. న్యూక్లియర్ వెపన్ అంశంలో ఇరాన్ ఇంకా ఎటువంటి హామీ ఇవ్వలేదన్నారు. అణ్వాయుధాలను తయారు చేయమన్న వ్యాఖ్యలు ఇంకా ఇరాన్ నుంచి రావడం లేదన్నారు.

# ఇజ్రాయెల్‌కు ఎప్పటికీ అండగా భారత్

**రక్తం, త్యాగంతో ఏర్పడిన బంధం మనది**
**ఇజ్రాయెల్ గడ్డపై 4 వేల మంది భారత సైనికులు ప్రాణాలర్పించారు**
**మన రెండు దేశాలూ ఉగ్రవాద బాధితులే**
**ఇజ్రాయెల్ పార్లమెంటు నెస్సెట్‌లో మోదీ**




**జెరూసలేం :** భారత్, ఇజ్రాయెల్ మధ్య బంధం రక్తం, త్యాగాలతో ఏర్పడిందని ప్రధాని మోదీ అన్నారు. భారత్, యూదు నాగరికతల మధ్య ప్రాచీన కాలం నుంచి మంచి సంబంధాలున్నాయని తెలిపారు. మొదటి ప్రపంచ యుద్ధంలో 1918, సెప్టెంబర్‌లో ప్రస్తుత ఇజ్రాయెల్‌లోని హైఫా వద్ద స్థానికులను కాపాడేందుకు శత్రువులతో పోరాడుతూ 4 వేల మందికిపైగా భారత సైనికులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. ఈ రెండు దేశాలు ఉగ్రవాద బాధితులేనని, ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా నిర్మూలించాల్సిందేనని పునరుద్ఘాటించారు. రెండు రోజుల పర్యటన కోసం బుధవారం ఇజ్రాయెల్ చేరుకున్న ప్రధాని మోదీ.. ఆ దేశ పార్లమెంటులోని హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ నెస్సెట్‌లో ప్రసంగించారు. నెస్సెట్‌లో ప్రసంగించిన తొలి భారత ప్రధాని మోదీయే. 'ఈ భూమితో భారత బంధం రక్తం, త్యాగాలతో ముడిపడి ఉంది. ఇక్కడ(నెస్సెట్) నిలబడటం నాకు దక్కిన గొప్ప గౌరవం. ఒక గొప్ప నాగరికతకు చెందిన ప్రతినిధి.. మరో గొప్ప నాగరికతను ఉద్దేశించి మాట్లాడుతున్నాడు' అని మోదీ అన్నారు.

### మేమూ ఉగ్రవాద బాధితులమే

ఇజ్రాయెల్‌పై 2023, అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన దాడిని మోదీ ఖండించారు. 'అక్టోబర్ 7దాడిలో మరణించిన ప్రతి వ్యక్తి కుటుంబానికి భారతీయుల సంతాపాలను మోసుకొని నేనిక్కడికి వచ్చాను. మీ బాధ మాకు తెలుసు. మీ దుఃఖాన్ని మేము అర్థం చేసుకోగలం. ఇప్పుడే కాదు.. ఎప్పటికీ ఇజ్రాయెల్‌కు మద్దతుగా భారత్ స్థిరంగా నిలబడుతుంది. సామాన్య పౌరులను చంపటాన్ని ఏవిధంగానూ సమర్థించుకోలేరు. సుదీర్ఘకాలంగా భారత్ కూడా ఉగ్రవాద బాధితురాలే. ముంబైలో 26/11 ఉగ్ర దాడుల్లో భారతీయులతోపాటు ఇజ్రాయెలీలు కూడా మరణించారు. మీలాగే మేము కూడా ఉగ్రవాదంపై కఠిన వైఖరితో ఉన్నాం. ఎట్టి పరిస్థితుల్లోనూ ఉగ్రవాదాన్ని సహించేది లేదు. ప్రపంచంలో ఎక్కడైనా శాంతికి ఉగ్రవాదంతో ముప్పే. ఉగ్రవాద నిర్మూలనకు అన్ని దేశాల మధ్య సమన్వయం అవసరం. అందుకే గాజా శాంతి ప్రణాళికకు భారత్ మద్దతిస్తోంది. ఈ ప్రణాళిక ఈ ప్రాంతంలోని ప్రజలందరికీ న్యాయం, శాంతి అందిస్తుందని భారత్ బలంగా నమ్ముతోంది' అని మోదీ తెలిపారు.

### రక్షణ సహకారం ఎంతో ముఖ్యం

ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులు రోజురోజుకు సంక్లిష్టంగా మారుతున్న నేపథ్యంలో నమ్మకమైన మిత్ర దేశాలైన భారత్-ఇజ్రాయెల్ మధ్య రక్షణ రహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవటం చాలా ముఖ్యమని మోదీ అన్నారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో రక్షణ సహకారమే అతి ముఖ్యమైనదని పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌ను 'స్టార్టప్ దేశం' అని సంబోధించిన మోదీ.. భారత యువత కూడా ఆవిష్కరణల్లో దూసుకుపోతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్ తదితరులు పాల్గొన్నారు.

### మోదీ సోదర సమానుడు: నెతన్యాహు

భారత ప్రధాని మోదీ తనకు స్నేహితుడికంటే ఎక్కువ అని, సోదర సమానుడని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అన్నారు. మోదీ కంటే ముందు నెస్సెట్‌లో ప్రసంగించిన ఆయన.. మోదీపై ప్రశంసలు కురిపించారు. 'ప్రపంచంలో గొప్ప నేతల్లో ఒకరు, నా ప్రియమైన మిత్రుడు నరేంద్రమోదీకి జెరూసలేం స్వాగతం పలుకుతోంది. నరేంద్ర (ఏకవచనం) నాకు మిత్రుడు, సోదరుడు. ఇజ్రాయెల్- భారత్ సంబంధాలను బలోపేతం చేయటంలో మోదీయే చాంపియన్. ఆయన ఇజ్రాయెల్‌కు గొప్ప స్నేహితుడు. మోదీ ఆలింగనం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. 140 కోట్ల జనాభాతో ప్రపంచంలోనే అతి శక్తిమంతమైన దేశాల్లో భారత్ ఒకటి. ఇజ్రాయెల్ కూడా శక్తిమంతమైనదే. ఇస్లామిక్ వేర్పాటువాదానికి వ్యతిరేకంగా మన రెండు దేశాలు కలిసి ఉక్కు బంధాన్ని ఏర్పాటు చేసుకోవాలి' అని పిలుపునిచ్చారు. కాగా, మోదీ ప్రసంగానికి ఇజ్రాయెల్ సుప్రీంకోర్టు ప్రెసిడెంట్ ఐసాక్ అమిత్‌ను ఆహ్వానించకపోవటాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష ఎంపీలు నెస్సెట్ నుంచి వాకౌట్ చేశారు.

### ట్రేడ్ డీల్ గురించి అడిగితే.. ఇజ్రాయెల్‌కు జారుకున్నారు: రాహుల్

ప్రధాని ఇజ్రాయెల్ పర్యటనపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. భారత్- అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందాన్ని రద్దుచేసుకొనే ధైర్యం ఉందా అని తాను సవాల్ చేసి 24 గంటలైనా స్పందించని ప్రధాని మోదీ.. సైలెంటుగా ఇజ్రాయెల్‌కు జారుకున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎద్దేవా చేశారు. ఇజ్రాయెల్‌లో డ్యాన్స్ చేశారని, పాటలు పాడారని ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో చెప్పినట్లుగా కాకుండా.. ఈసారైనా దేశ వ్యతిరేక పనులు చేయకుండా తిరిగి వస్తారా? అని ప్రశ్నించారు. నెతన్యాహును ప్రపంచమంతా విమర్శిస్తుంటే.. మోదీ ఆయనను ప్రియమైన మిత్రుడు అని సంబోధించటం సిగ్గుచేటు అని జైరాం రమేశ్ అన్నారు.

# 8వ తరగతి పాఠ్యాంశంలో 'న్యాయవవస్థలో అవినీతి'

## పాఠ్యాంశంపై తీవ్రంగా స్పందించిన సుప్రీంకోర్టు

## వెంటనే తొలగిస్తామని ప్రకటించిన కేంద్రం

**న్యూఢిల్లీ :** ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యాంశంలో 'న్యాయవవస్థలో అవినీతి' అంశాన్ని ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు సీరియస్ కావడంతో కేంద్రం వెంటనే స్పందించింది. పాఠ్యాంశం లోని భాగాలను తొలగించేందుకు నిర్ణయించింది. పాఠ్యాంశంలో ఆవిధంగా వచ్చి ఉండాల్సింది కాదని, దీనికి బదులు స్ఫూర్తిదాయకమైన విషయాలను రాసి ఉండాల్సిందని కేంద్రం అభిప్రాయపడినట్టు ఉన్నత స్థాయి వర్గాలు తెలిపాయి. ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యాశంలో న్యాయవ్యవస్థలో అవినీతి అంశాన్ని ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు బుధవారంనాడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వ్యవహారం న్యాయవాదులు, న్యాయమూర్తులందరినీ కలవరానికి గురి చేసిందని, న్యాయవ్యవస్థ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే ఊరుకునేది లేదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. 'కొన్ని రోజులు ఆగండి. దీనిపై నేను సుమోటోగా విచారణ చేపడతాను' అని తెలిపారు. న్యాయవ్యవస్థలో అవినీతి గురించి 8వ తరగతి విద్యార్థులకు ఎన్‌సీఈఆర్‌టీ బోధిస్తోందని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సహా రాజకీయ నేతలు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతుంటే ప్రభుత్వాలు ఎందుకు దాచిపెడుతున్నాయని ప్రశ్నించారు. ఎంపిక చేసి మరీ న్యాయవ్యవస్థనే నిలదీస్తున్నట్టు కనిపిస్తోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి సైతం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్‌సీఈఆర్‌టీ ఇటీవల న్యాయవ్యవస్థ అనే అధ్యాయాన్ని విస్తరించింది. న్యాయవ్యవస్థలో ఉన్న అవినీతి అంశాన్ని తొలిసారిగా ప్రవేశపెట్టింది. విద్యార్థులు కేవలం సిద్ధాంత పరమైన అవగాహనకే పరిమితం కారాదని, వ్యవస్థలోని సవాళ్లు, లోపాలు, వాస్తవ పరిస్థితుల గురించి కూడా తెలుసుకోవాలనే లక్ష్యంతో ఈ మార్పులు చేసినట్టు చెబుతోంది. లక్షలాది కేసులు, విచారణలో జరుగుతున్న జాప్యం వంటి అంశాలను పాఠ్యాంశంలో ప్రస్తావించింది. అయితే పాఠ్యాంశంలో తాజా మార్పుల వల్ల చిన్నారులలో న్యాయవ్యవస్థపై ప్రతికూల భావన పెరగవచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# ఒడిషాలో అవినీతి అనకొండ

## 30వేలు లంచం కేసులో దొరికిన మైన్స్ అధికారి

## సోదాల్లో కోట్లలో నగదు కట్టలు పట్టివేత



**భువనేశ్వర్ :** ఒడిశా విజిలెన్స్ అధికారుల చేతికి భారీ అవినీతి తిమింగలం దొరికింది. 30 వేల రూపాయలు లంచం తీసుకుంటూ దొరికిన ప్రభుత్వ ఉన్నతాధికారి ఇంట్లో కోట్ల రూపాయల సొమ్ము బయటపడింది. ఈ సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. కటక్‌కు చెందిన దేబబ్రత మొహంతి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. దేబబ్రత లంచాలకు అలవాటు పడ్డాడు. తన దగ్గరకు అనుమతుల కోసం వచ్చే వారినుంచి పెద్ద మొత్తంలో లంచాలు తీసుకునే వాడు. ఈ నేపథ్యంలోనే స్థానిక బొగ్గు వ్యాపారి ట్రాన్స్‌పోర్ట్ పర్మిషన్‌ల కోసం దేబబ్రత దగ్గరకు వెళ్లాడు. ట్రాన్స్‌పోర్ట్ పర్మిషన్ ఇవ్వడానికి దేబబ్రత 30 వేల రూపాయలు లంచం అడిగాడు. దీంతో ఆగ్రహానికి గురైన బొగ్గు వ్యాపారి విజిలెన్స్ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం రాత్రి 30 వేల రూపాయల లంచం తీసుకుంటూ ఉండగా అధికారులు దేబబ్రతను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. భువనేశ్వర్, పటియాలోని దేబబ్రత ఇంట్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అధికారుల కళ్లు చెదిరేలా భారీ స్థాయి-ంలో డబ్బు, బంగారం దొరికింది. లెక్కల్లో చూపని నాలుగు కోట్ల రూపాయల్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ డైరెక్టర్ యశ్వంత్ జెత్వా మీడియాతో మాట్లాడుతూ.. 'ఇది ఒక సాధారణ లంచం కేసు అనుకున్నాం. కానీ, లంచం కేసులో ఇంత పెద్ద మొత్తంలో డబ్బు దొరుకుతుందని ఊహించలేదు. రాష్ట్రంలో ఇంత పెద్ద మొత్తంలో నగదు దొరకటం ఇదే మొదటి సారని అన్నారు.

# బిఎస్ఎన్ఎల్ డైరెక్టర్ కక్కుర్తి

**ప్రయాగ్ రాజ్ పర్యటనలో వ్యక్తిగత పనులకు సిబ్బంది**
**ఏర్పాట్లకు పురమాయించడంతో వైరల్**
**షోకాజ్ నోటీస్ జారీచేసిన కేంద్రం**

**న్యూఢిల్లీ :** భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ సీనియర్ డైరెక్టర్ వివేక్ బంజల్ వివాదంలో చిక్కుకున్నారు. యూపీలోని ప్రయాగ్‌రాజ్ పర్యటనకు వెళ్లేందుకు ఆయన విస్తృత ఏర్పాట్లు చేసుకోవడం, ఇందుకు సంబంధించిన ఆయన చేసిన డిమాండ్లు వైరల్ కావడంతో కేంద్రం సీరియస్ అయింది. ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఈ వ్యవహారం తమకు దిగ్భ్రాంతి కలిగించిందని, ఇదెంతమాత్రం ఆమోదయోగ్యం కాదని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. అధికారి వివరణ తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. షెడ్యూల్ ప్రకారం వివేక్ బంజాల్ ఈనెల 25-26 తేదీల్లో ప్రయాగ్‌రాజ్ పర్యటనకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఆయన పర్యటనకు ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ మేనేజర్ స్థాయి కార్యాలయం నుంచి ఆదేశాలు వెళ్లాయి. సుమారు 50 మంది బీఎస్ఎన్ఎల్ సిబ్బందిని కేటాయించాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు. సిబ్బంది కి 20 పనులు కూడా కేటాయించారు. ప్రయాగ్ రాజ్‌లో అడుగుపెట్టగానే సంగమంలో స్నానం, పడవపై విహారం, హనుమాన్ మందిరం, అక్షయ్ వాత్, పాటల్పురి ఆలయాల దర్శనం చేయించడం వంటి పనులు సిబ్బంది చూసుకోవాల్సి ఉంటుంది. తువాలు, అండర్ గార్మెంట్స్, చెప్పులు, దువ్వెన, అద్దం, షాంపూ, ఆయిల్ బాటిల్, ఘాట్ వద్ద వినియోగానికి ఒక బెడ్‌షీటు వంటివి అందుబాటులో ఉంచాలి. హోటల్, సర్క్యూట్ హౌస్ వంటి సదుపాయాలు కల్పించాలి. బంజల్ పర్యటనకు సంబంధించిన ఆదేశాలు ఆన్‌లైన్‌లో వెలుగుచూ డటంతో ఈ వ్యవహారం సంచలనమైంది. కేంద్ర వెంటనే చర్యలకు దిగడం, షోకాజ్ నోటీస్ జారీచేయడంలో బంజల్ పర్యటన రద్దయింది. అయితే, అధికారిక పర్యటనలో ఇచ్చే స్థాయి ఉత్తర్వులనే తాము ఇచ్చినట్టు బీఎస్ఎన్ఎల్ ఇండియా వర్గాలు చెబుతున్నాయి. బంజల్ 1987 బ్యాచ్ ఇండియన్ టెలికమ్యూనికేషన్ సర్వీస్ అధికారి. ఎలక్ట్రానిక్స్‌లో బ్యాచిలర్ ఆఫ్ ఇంజినీరింగ్ డిగ్రీ, కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్ ఆఫ్ ఇంజినీరింగ్ డిగ్రీ చేసారు. ఎంబీఏ కూడా చదివారు. ఇండియాలో టెలికామ్ నెట్‌వర్క్ నిర్వహణలో 34 ఏళ్ల అనుభవం ఉంది.





# విరోష్ ప్రీమియర్ లీగ్ సెలబ్రేషన్స్

ఫిబ్రవరి 26న గురువారం విజయ్ దేవరకొండ, రష్మిక వివాహబంధంలోకి అడుగుపెట్టనున్నారు. తాజాగా ఈ తేదీని అధికారికంగా ప్రకటించారు. మంగళవారం మెహందీ, సంగీత్ సందడిగా జరిగినట్లు తెలుస్తోంది. సంగీత్‌లో విజయ్, రష్మిక కలిసి నటించిన సినిమాల్లోని ఫొటోలు, వీరి ప్రేమకథ ఫ్రేమ్‌లతో డెకరేషన్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోలను అధికారికంగా షేర్ చేయాలని కోరుతూ అభిమానులు వీరిద్దరినీ ట్యాగ్ చేస్తున్నారు. సంగీత్‌లో భాగంగా ఇరు కుటుంబాలు సరదాగా 'విరోష్ ప్రీమియర్ లీగ్'ను సెలబ్రేట్ చేసుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోను విజయ్ దేవరకొండ తన ఇన్‌స్టాలో పంచుకున్నారు. క్రికెట్ బ్యాట్, సిల్వర్ మెడల్‌పై ఫిబ్రవరి 26 అని రాసి ఉండడంతో పెళ్లి తేదీని ఇలా డిఫరెంట్‌గా ప్రకటించారని అభిమానులు సంబరపడుతున్నారు. ఈరోజు హల్దీ వేడుక జరగనుంది. ఉదయ్‌పూర్‌లోని మెమెంటోస్ హోటల్‌లో జరగనున్న వీరి పెళ్లికి ఇండస్ట్రీలోని ప్రముఖులతో పాటు వ్యాపారవేత్తలు కూడా హాజరుకానున్నారు. దీంతో ఉదయపూర్ విమానాశ్రయం అతిథులతో కళకళలాడుతోంది. తరుణ్ భాస్కర్, రాహుల్ రవీంద్రన్, ఈషా, శ్రావ్యా వర్మ, ఆషిక రంగనాథ్, అనిల్ అంబానీలతో పాటు మరికొందరు సెలబ్రిటీలు ఎయిర్‌పోర్ట్‌లో కనిపించారు.

# టాలీవుడ్‌లోకి హాలీవుడ్ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ

## అన్నపూర్ణలో ప్రారంభించిన దర్శకధీరుడు జక్కన్న

తెలుగు సినీ ఇండస్ట్రీలో సాంకేతికత కొత్త పుంతలు తొక్కడానికి సిద్ధమైంది. ఇప్పటికే పాన్‌ఇండియా సినిమాలతో దూసుకెళ్తున్న తెలుగు సినీ పరిశ్రమలో టెక్నాలజీపరంగా సరికొత్త అడుగుపడింది. 'అవతార్' సహా ఎన్నో హాలీవుడ్ సినిమాలను మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ సాయంతో తీస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకూ తెలుగు మేకర్స్ ఈ సాంకేతికత కోసం ఇతర దేశాలపై ఆధారపడాల్సి వచ్చేది. ఇప్పుడు హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఈ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ఎంఅండ్ఎం క్యాప్ ల్యాబ్‌ను బుధవారం ఆవిష్కరించారు. మహేశ్‌బాబు కథానాయకుడిగా రూపొందిస్తున్న 'వారణాసి'లోని కీలక సన్నివేశాలను అక్కడ తీసినట్లు తెలిపారు. అన్నపూర్ణా స్టూడియోస్, శోభు యార్లగడ్డ మిహిరా విజువల్ ల్యాబ్స్, హాలీవుడ్ కంపెనీ యానిమాట్రిక్ ఫిల్మ్ డిజైన్ సంయుక్తంగా ఈ సాంకేతికతను అందుబాటులోకి తెచ్చాయి. గతంలో అన్నపూర్ణ స్టూడియోస్‌లోనే ఏర్పాటు చేసిన 'డాల్బీ సినిమా ప్రాసెస్' సౌకర్యాన్ని రాజమౌళి ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ స్టూడియో కూడా ఆయన చేతుల మీదుగానే ప్రారంభమైంది. ఈ సందర్భంగా జక్కన్న మాట్లాడుతూ.. అంతర్జాతీయ సినీ నిర్మాణ సంస్థలకు భారత్ నుంచే అత్యుత్తమ సాంకేతిక నిపుణులు వెళ్తున్నారు. అయితే, ఆ అధునాతన సౌకర్యాలు మాత్రం మనకు ఉండటం లేదు. 'బాహుబలి', 'ఈగ' వంటి సినిమాలు తీస్తున్నప్పుడు మనకు గనుక మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ సౌకర్య ఉంటే ఇంకా ఉత్తమంగా ఎలా చేయొచ్చా? అనుకునేవాడిని. ఇప్పుడు ఇది మనకు అందుబాటులోకి వచ్చింది. ఇండియన్ ఫిల్మ్‌మేకర్స్ ఆలోచనాధోరణి అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్లవచ్చు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ స్టూడియోలను నేను సందర్శించా. ఏ అండ్ ఎం అద్భుతంగా టెక్నాలజీని అందిస్తోంది. ఇప్పటికే 'వారణాసి' కోసం ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని కీలక సన్నివేశాలను తీశా. అవి అద్భుతంగా వచ్చాయని రాజమౌళి అన్నారు. భారతీయ సినీ ప్రయాణంలో ఇదొక మైలురాయి అని కథానాయకుడు నాగార్జున అభివర్ణించారు. రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న 'వారణాసి' వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి

## తమన్నా భాటియా వెల్లడి

నటీనటులు ఇండస్ట్రీలో వరుస అవకాశాలు ఉన్నప్పడే వేరే ఆదాయ మార్గాలు చూసుకోవాలని నటి తమన్నా అన్నారు. లేదంటే తర్వాత చాలా ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. 15 ఏళ్ల వయసులో పరిశ్రమలోకి వచ్చిన తమన్నా 21 సంవత్సరాల నుంచి అగ్ర హీరోల సరసన నటిస్తూ మెప్పిస్తున్నారు. కొత్తగా నగల వ్యాపారాన్ని కూడా ప్రారంభించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ తన తండ్రి నుంచి ఆర్థిక ప్రణాళికలు నేర్చుకున్నట్లు తెలిపారు. నేను ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో నా ఆర్థిక వ్యవహారాలన్నీ మా నాన్నే చూసుకున్నారు. నాకు ఎంతో మద్దతు ఇస్తూ.. మార్గనిర్దేశర చేశారు. ఇప్పడు నేను జాగ్రత్తలు తీసుకుంటూ రియల్ ఎస్టేట్, నగల వ్యాపారాలతో పాటు ఎన్నో రంగాల్లో పెట్టుబడులు పెట్టాను. అవే నాకు భవిష్యత్తులో ఉపయోగపడతాయి. నేను ఇలా ఆలోచించడానికి నా తండ్రే కారణం. ఆయనే వల్లే ఈ క్రమశిక్షణ నేర్చుకున్నాను. అందరికీ ఈ విషయంలో దూరదృష్టి అవసరం. ముఖ్యంగా ఇండస్ట్రీలో ఉన్నవారు అవకాశాలు ఉన్నప్పడే సరైన మార్గాల్లో డబ్బు ఆదా చేసుకోవాలి. దాన్ని పెంచుకునే దారులు కనిపెట్టాలి. లేదంటే చివరకు ఏమీ మిగలదు' అని తమన్నా అన్నారు. ఇక ఈ ఏడాది తమన్నా వరుస ప్రాజెక్ట్‌లతో సందడి చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి ఆమె నటించిన 'వివాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' మే15న విడుదల కానుంది. అలాగే అజయ్ దేవ్‌గణ్, సంజయ్‌దత్ నటిస్తోన్న 'రేంజర్'లో తమన్నా కూడా కీలక పాత్రలో కనిపిస్తున్నట్లు సమాచారం.





# ఊపేస్తున్న నాని ఆయా షేర్ సాంగ్

ప్రస్తుతం సోషల్ మీడియాలో నేచురల్ స్టార్ నాని 'ఆయాషేర్' మేనియా ప్రకంపనలు సృష్టిస్తోంది. తన రాబోయే చిత్రం 'ది ప్యారడైజ్' నుంచి విడుదలైన ఈ స్పెషల్ సాంగ్ అటు టాలీవుడ్‌తో పాటు ఇటు డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్‌లో రికార్డులను తిరగరాస్తోంది. ఈ పాటలో నాని చూపించిన మాస్ ఎనర్జీ మరియు సిగ్నేచర్ స్టెప్పులు చూస్తుంటే, ఆయన గత పవర్‌ఫుల్ పాత్రల ప్రభావాన్ని కూడా ఇది మించిపోయిందని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. మరోవైపు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం నుంచి 'ఔరా ఆఫ్ ఉస్తాద్' పాట కూడా ఇటీవలే విడుదలైంది. మొదట్లో ఈ పాట ట్రెండింగ్‌లో నిలిచినప్పటికీ, నాని 'ఆయాషేర్' వచ్చిన తర్వాత సీన్ పూర్తిగా మారిపోయింది. విడుదలైన కొన్ని గంటల్లోనే 'ఆయాషేర్' పాట 'ఉస్తాద్'ను వెనక్కి నెట్టి మ్యూజిక్ సెక్షన్‌లో టాప్ 1 స్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో 'ఆయాషేర్ దెబ్బకి ఉస్తాద్ ఔరా గల్లంతయింది' అంటూ అభిమానులు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ పాటకు కాసర్ల శ్యామ్ అదిరిపోయే సాహిత్యం అందించారు. ఇప్పటికే ఈ పాటపై వేల సంఖ్యలో రీల్స్ వస్తుండగా, సెలబ్రిటీల నుండి సామాన్యుల వరకు అందరూ నాని మాస్ స్టెప్పులను అనుకరిస్తూ వీడియోలు పోస్ట్ చేస్తున్నారు. మిలియన్ల కొద్దీ వ్యూస్‌తో ఈ పాట ప్రస్తుతం ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది.

# తమిళ మూవీలో వైష్ణవి చైతన్య

తెలుగులో ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన బేబి సినిమాతో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది వైష్ణవి చైతన్య . ఈ భామ ప్రస్తుతం ఆనంద్ దేవరకొండతో మరో సినిమా చేస్తూ బిజీగా ఉంది. కాగా ఈ బ్యూటీ ఇక తమిళంలో కూడా తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అయిందన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. వైష్ణవి చైతన్య, పాపులర్ కోలీవుడ్ కంపోజర్ కమ్ యాక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ హీరోగా తెరకెక్కబోతున్న సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని తాజా కథనాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ భామ ఇప్పటికే తమిళంలో అజిత్ కుమార్ నటించిన వలిమైలో కామియో రోల్‌లో మెరిసింది. ఇదే నిజమైతే వైష్ణవి చైతన్యకు తమిళంలో హీరోయిన్‌గా తొలి సినిమా ఇదే కానుంది. మొత్తానికి వైష్ణవి చైతన్య బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లతో సౌతిండియన్ ఫిలిం ఇండస్ట్రీలో తనకంటూ స్పెషల్ ఐడెంటిటీ తెచ్చుకోవాలనే ప్రయత్నంలో బిజీగా ఉన్నట్టు తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది. రానున్న రోజుల్లో వైష్ణవి చైతన్య నుంచి ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి.

# తగ్గిన సుంకం.. తగ్గని ధర!

జీఎస్టీ కోతల లాభం ఎవరికి?

ప్రకటనలు ప్రభుత్వానివి... లాభం మార్కెట్‌దా?







జీఎస్టీ తగ్గించామని ప్రభుత్వం వరుస ప్రకటనలు చేస్తోంది. నిత్యావసరాలు, ప్యాకేజ్డ్ ఫుడ్స్, హోటల్ భోజనం అన్నింటిపైనా పన్ను భారం తగ్గించామంటోంది. కానీ మార్కెట్‌లోకి వెళ్లే సామాన్యుడికి ఆ తగ్గుదల కనిపించడం లేదు. కిరాణా షాప్ నుంచి హోటల్ బిల్లు వరకు ఖర్చు మాత్రం యథాతథంగానే ఉంది.

**ప్రకటనల్లో ఉపశమనం... బిల్లుల్లో మాత్రం మంట ఇదే ఇప్పుడు ప్రజల అనుభవం.**

**పన్ను తగ్గితే ధర తగ్గాలి ఇది ఆర్థిక శాస్త్రంలో మొదటి పాఠం.**

12 శాతం నుంచి 5 శాతానికి, 18 నుంచి 12 శాతానికి జీఎస్టీ కోతలు అమల్లోకి వచ్చాయి. కాగితం మీద చూస్తే వినియోగదారుడికి లాభం రావాలి. కానీ కౌంటర్ దగ్గర బిల్లు చూస్తే ఆ లాభం కనిపించడం లేదు. తగ్గిన పన్ను ప్రయోజనం నిజంగా వినియోగదారుడి జేబుకే చేరుతోందా? లేక సరఫరా గొలుసులోనే ఎక్కడో ఆగిపోతుందా? అన్న సందేహం మరింత బలపడుతోంది.

ఇటీవలి నెలల్లో నిత్యావసరాల ధరల పరిస్థితి చూస్తే ఈ సందేహం మరింత తీవ్రమవుతోంది. అంతర్జాతీయంగా నూనెల ధరలు తగ్గిన కాలాల్లో కూడా స్థానిక మార్కెట్‌లో లీటరుకు అదనపు ధరలు



వసూలవుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మినపప్పు, పల్లీలు, ఇతర కిరాణా సరుకుల ధరలు కిలోకు రూ.160 దాటిన ఉదాహరణలు ఉన్నాయి. పన్ను కోతల వల్ల రావాల్సిన ఉపశమనం ఎందుకు కనిపించలేదన్న ప్రశ్న వినియోగదారులలో స్పష్టంగా వినిపిస్తోంది.

మరోవైపు వినియోగదారుల సంఘాలు చూపుతున్న దృశ్యం మరింత ఆసక్తికరం. ధర తగ్గించకుండా ప్యాకెట్ పరిమాణం తగ్గించడం, కొంతకాలం స్వల్పంగా ధర తగ్గించినట్టు చూపించి తరువాత ముడిసరుకు ఖర్చుల పేరుతో మళ్లీ పెంచడం వంటి ధోరణులు మార్కెట్‌లో కనిపిస్తున్నాయని వారు చెబుతున్నారు. దీనిని ఆర్థిక నిపుణులు "ష్రింక్‌ఫ్లేషన్"గా పేర్కొంటున్నారు. బయటకు ధర అదేలా కనిపించినా, లోపల లెక్కలు మారే పరిస్థితి వినియోగదారుడికి స్పష్టంగా తెలియకపోవచ్చు.

యాంసాని శివ కుమార్,
ఎడిటర్-
జనతా న్యూస్



హోటల్ రంగం కూడా ఇదే ప్రశ్నల మధ్య నిలిచింది. చిన్న, మధ్య తరహా హోటళ్లలో జీఎస్టీ 12 నుంచి 5 శాతానికి తగ్గించిన సందర్భాలు ఉన్నాయి. అయినా టిఫిన్, భోజన ధరల్లో తగ్గుదల కనిపించలేదన్న అభిప్రాయం విస్తరిస్తోంది. అద్దెలు, విద్యుత్, వేతనాలు, ముడిసరుకు ఖర్చులు పెరిగాయని హోటల్ యాజమాన్యాలు చెబుతున్నా వినియోగదారుడి ప్రశ్న మాత్రం మారడం లేదు --- పన్ను తగ్గితే బిల్లు ఎందుకు తగ్గలేదు? పట్టణాల్లో సాధారణ టిఫిన్ ధరలు గత కొన్నేళ్లలో 20 నుంచి 30 శాతం పెరిగినట్లు మార్కెట్ అంచనాలు చెబుతున్నాయి. పన్ను కోతల తర్వాత కూడా ఈ పెరుగుదల కొనసాగడం సందేహాలను మరింత పెంచుతోంది.

ఇదిలా ఉండగా సిగరెట్ల మార్కెట్‌లో మరో పరిణామం గమనించబడుతోంది. జీఎస్టీ పెంపు వార్తలు వెలువడిన వెంటనే కొన్ని చోట్ల సరఫరా తగ్గిందన్న భావన వ్యాపిస్తోంది. స్టాక్ ఉన్నప్పటికీ "సరఫరా లేదు" అనే కారణంతో ఎంఆర్‌పీ కంటే ఎక్కువ ధరలకు విక్రయాలు జరుగుతున్నాయని వినియోగదారులు చెబుతున్నారు. పన్ను పెంపు అమల్లోకి రాకముందే ధరలు పెరగడం, నిల్వల కొరత సృష్టించడం వంటి పరిణామాలు మార్కెట్ పర్యవేక్షణపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

ఇలాంటి పరిస్థితుల్లో సంబంధిత శాఖలు చురుకుగా స్పందించకపోతే అనుమానాలు మరింత పెరుగుతాయి. నిల్వల తనిఖీలు, ఎంఆర్‌పీ అమలు, ధరల పర్యవేక్షణపై క్షేత్రస్థాయిలో చర్యలు కనిపించకపోతే మార్కెట్‌లో అవకతవకలకు అవకాశం ఉంటుంది. నియంత్రణ వ్యవస్థ ముందుగానే స్పందిస్తుందా? లేక ఫిర్యాదుల కోసం వేచి చూస్తుందా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

ఇది కేవలం ధరల సమస్య కాదు; ఇది విశ్వాస సమస్య. ప్రభుత్వం పన్ను తగ్గిస్తే ఆ లాభం ప్రజలకు చేరాలి. మార్కెట్ నిర్ణయమే అయినా, తగ్గిన సుంకం ప్రయోజనం వినియోగదారుడికి చేరేలా పర్యవేక్షణ ఉండాలి. ఎంఆర్‌పీ మార్పులపై సమీక్ష, ధరల అమలుపై కఠిన తనిఖీలు అవసరమని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

**సామాన్యుడి ప్రశ్న మాత్రం సూటిగా ఉంది:**

**"జీఎస్టీ తగ్గితే మాకు లాభం ఎక్కడ?"**

ప్రకటనలు ఒక వైపు... మార్కెట్ మరో వైపు నడిస్తే ప్రజల విశ్వాసం దెబ్బతింటుంది. పన్ను తగ్గించడం విధానం. ధర నిర్ణయం వ్యాపారం. కానీ లాభం వినియోగదారుడికి చేరడం మాత్రం వ్యవస్థ బాధ్యత.

ధరలపై సందేహాలు ఉన్న వినియోగదారులు తమ బిల్లులను పరిశీలించడం అవసరం. ఎంఆర్‌పీ కంటే ఎక్కువ వసూలు చేస్తున్నారా అన్నది గమనించాలి. అవసరమైతే జాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1800-11-4000 కు సమాచారం అందించే అవకాశం ఉంది. అయితే ప్రశ్న మాత్రం ఇంకా అలాగే నిలిచింది ---

**సుంకం తగ్గితే... ధర ఎందుకు తగ్గదు?**

# నేడు జింబాబ్వేతో మ్యాచ్

**టీం ఇండియా తుది జట్టులో కీలక మార్పులు**

**సంజు శాంసన్ జట్టులోకి వచ్చే అవకాశాలు**

**ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ తుది జట్టులోకి!**



టీ20 ప్రపంచ కప్ సెమీ ఫైనల్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే జింబాబ్వేపై భారీ విజయం టీం ఇండియాకు అనివార్యం. ఈ కీలక మ్యాచ్ కోసం భారత జట్టులో మూడు మార్పులు చోటు చేసుకోనున్నాయి. తిలక్ వర్మ స్థానంలో సంజు శాంసన్, వాషింగ్టన్ సుందర్ స్థానంలో అక్షర్ పటేల్, రింకు సింగ్ స్థానంలో కుల్దీప్ యాదవ్ ఆడే అవకాశం ఉంది. రింకు వ్యక్తిగత కారణాలతో ఇంటికి వెళ్లడంతో సందిగ్ధత నెలకొంది. టీ20 ప్రపంచ కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన టీం ఇండియా ప్రస్థానం ఉత్కంఠగా మారింది. ప్రతి మ్యాచ్ చావో రేవో అన్నట్లుగా మారడంతో జట్టు సెమీ ఫైనల్ చేరాలంటే కేవలం గెలుపుతో పాటు అదృష్టం కూడా తోడవ్వాలి. ముఖ్యంగా దక్షిణాఫ్రికా చేతులో ఎదురైన 76 పరుగుల ఘోర పరాజయం భారత్ నెట్ రన్ రేట్‌ను మైనస్‌లోకి నెట్టేసింది. ఈ పరిస్థితుల్లో భారత జట్టుకు గండం గట్టెక్కాలంటే జింబాబ్వేపై సాధారణ విజయం సరిపోదు. ఒక భారీ విధ్వంసం సృష్టించి, జింబాబ్వేను చిత్తుగా ఓడించి రన్ రేట్‌ను గణనీయంగా పెంచుకోవాల్సిన అవసరం ఉంది. అప్పుడే వెస్ట్ ఇండీస్‌తో జరిగే చివరి పోరులో కూడా భారత్‌కు అవకాశం ఉంటుంది. ఈ కీలకమైన డూ ఆర్ డై మ్యాచ్ గురువారం, 26వ తేదీన చెన్నైలోని వేదికగా జింబాబ్వేతో జరగనుంది. ఈ మ్యాచ్ కోసం టీం ఇండియా తుది జట్టులో మూడు కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ మార్పులు జట్టు బలాన్ని పెంచి, విజయావకాశాలను మెరుగుపరుస్తాయని భావిస్తున్నారు. మొదటి మార్పుగా, ఫామ్ లేమితో గత కొంతకాలంగా సతమతమవుతున్న తిలక్ వర్మ స్థానంలో సంజు శాంసన్ జట్టులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. సంజు శాంసన్ బ్యాటింగ్‌లో స్థిరత్వాన్ని, దూకుడును తీసుకురాగలడని భావిస్తున్నారు. రెండవ మార్పుగా, వాషింగ్టన్ సుందర్ స్థానంలో ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ తుది జట్టులో చేరవచ్చు. అక్షర్ పటేల్ తన స్పిన్ బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లోనూ కీలక పరుగులు చేయగలడు. మూడవ, అత్యంత కీలకమైన మార్పు రింకు సింగ్‌కు సంబంధించింది. రింకు సింగ్ కుటుంబ అత్యవసర పరిస్థితుల కారణంగా హుటాహుటిన జట్టును వీడి ఇంటికి వెళ్ళిపోయినట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. తండ్రి అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, పరిస్థితులు విషమంగా ఉండటంతో అతడు వెంటనే వెళ్ళాల్సి వచ్చిందని సమాచారం. దీంతో గురువారం జింబాబ్వేతో జరిగే మ్యాచ్‌కు రింకు సింగ్ అందుబాటులో ఉంటాడా లేదా అనే సందిగ్ధత నెలకొంది. ఫినిషర్‌గా మెరుపులు మెరిపించాల్సిన రింకు ఈ ప్రపంచ కప్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. వ్యక్తిగత కారణాలు, ప్రస్తుత ఫామ్ దృష్ట్యా అతడిని జింబాబ్వేతో మ్యాచ్‌లో ఆడించే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. దీనికి తోడు, మ్యాచ్ జరిగే చెన్నై పిచ్ స్పిన్‌కు అనుకూలించే అవకాశం ఉండటంతో రింకు స్థానంలో స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ తుది జట్టులోకి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మొత్తంగా, తిలక్ వర్మ స్థానంలో సంజు శాంసన్, వాషింగ్టన్ సుందర్ స్థానంలో అక్షర్ పటేల్, రింకు సింగ్ స్థానంలో కుల్దీప్ యాదవులతో కూడిన ఈ మూడు మార్పులు జింబాబ్వేతో జరిగే ఈ డూ ఆర్ డై మ్యాచ్‌లో టీం ఇండియాకు కీలకం కానున్నాయి. ఈ మార్పులతో భారత జట్టు సెమీ ఫైనల్ రేసులో నిలబడటానికి పటిష్టంగా సిద్ధమవుతోంది. భారత్ తన తర్వాతి మ్యాచ్‌ను జింబాబ్వేతో చెన్నైలోని చెపాక్ స్టేడియంలో ఆడనుంది. చెన్నై పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు అనుకూలిస్తుంది. భారత బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎడమచేతి వాటం బ్యాటర్లు ఎక్కువగా ఉండటం ప్రత్యర్థి ఆఫ్ స్పిన్నర్లకు వరంగా మారుతోంది. ఈ నేపథ్యంలో స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కోగల సంజూ శాంసన్ జట్టులోకి రావడం భారత్‌కు ఎంతో మేలు చేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. పైగా చెన్నైలో శాంసన్‌కు ఉన్న రికార్డు కూడా అతనికి మద్దతుగా నిలుస్తోంది. అక్షర్ గతంలో క్లిష్ట సమయాల్లో అటు బంతితో, ఇటు బ్యాట్‌తో జట్టును ఆదుకున్నాడని గుర్తు చేశాడు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తీసుకున్న కొన్ని ఎంపికలపై ఇప్పటికే విమర్శలు వస్తున్న తరుణంలో, జింబాబ్వేపై గెలవడమే కాకుండా సెమీస్ రేసులో నిలవాలంటే టీమిండియా వ్యూహాత్మకంగా అడుగులు వేయాల్సి ఉంది.

# సెమీస్ రేసు నుంచి శ్రీలంక నిష్క్రమణ

**న్యూజిలాండ్ చేతిలో 61 పరుగుల తేడాతో చిత్తు...**

**20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 168 పరుగులు చేసిన న్యూజిలాండ్**

**169 పరుగుల లక్ష్యంతో దిగి 107 పరుగులు చేసిన శ్రీలంక**

టీ20 ప్రపంచకప్ సూపర్-8లో శ్రీలంకను న్యూజిలాండ్ చిత్తుగా ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 168 పరుగులు చేసింది. 169 పరుగుల లక్ష్యంతో క్రీజులోకి దిగిన శ్రీలంక పూర్తి ఓవర్లు ఆడి 8 వికెట్లు కోల్పోయి 107 పరుగులు చేసింది. శ్రీలంక 61 పరుగుల తేడాతో న్యూజిలాండ్ చేతిలో ఓడిపోయింది. కొలంబో వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన శ్రీలంక బౌలింగ్ ఎంచుకున్నది. న్యూజిలాండ్ జట్టులో మిచెల్ సాంట్నర్ దూకుడుగా ఆడి 26 బంతుల్లో 47 పరుగులు చేశాడు. కోలె మెక్‌కాంచి 23 బంతుల్లో 31 పరుగులు, ఫిన్ అలెన్ 13 బంతుల్లో 23 పరుగులు, రచిన్ రవీంద్రా 22 బంతుల్లో 32 పరుగులతో రాణించారు. శ్రీలంక బౌలర్లలో మహీశ్ తీక్షణ, దుష్మంత చమీర చెరో మూడు వికెట్లు తీయగా, దునిత్ వెల్లలాగే 1 వికెట్ తీశారు. శ్రీలంక ఆటగాళ్లలో కమిందు మెండిస్ 23 బంతుల్లో 31 పరుగులు, దునిత్ వెల్లలాగే 23 బంతుల్లో 29 పరుగులతో రాణించారు. మిగిలిన ఆటగాళ్లు ఏమాత్రం పరుగులు రాబట్టలేకపోయారు. న్యూజిలాండ్ బౌలర్లలో రచిన్ రవీంద్రా 4, మాట్ హెన్రీ రెండు, పిలిప్స్, సాంట్నర్ ఒక్కో వికెట్ తీశారు. సూపర్-8లో వరుసగా రెండో ఓటమి నేపథ్యంలో శ్రీలంక సెమీస్ రేసు నుంచి నిష్క్రమించింది.



## పారదర్శకంగా, పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు: కలెక్టర్ పమేలా సత్పతిలి

**పరీక్షా కేంద్రాలు తనిఖీ**



కరీంనగర్, ఫిబ్రవరి 25: జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. బుధవారం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని పలు పరీక్షా కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (ఆర్ట్స్ ఽ కామర్స్), ముకరంపురాలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ సందర్శించి అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. సీసీ కెమెరా వ్యవస్థ, విద్యార్థుల హాజరు శాతం, హాల్ టికెట్ల తనిఖీ విధానం, భద్రతా ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మాల్ ప్రాక్టీస్‌కు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని, జవాబు పత్రాల రవాణాకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షలు పూర్తయ్యేంతవరకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. ఒకేషనల్ కోర్సులు కలుపుకొని జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 15,389 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా మొదటి రోజున 400 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 14,989 మంది పరీక్షలు రాశారు. మాల్ ప్రాక్టీస్ వంటి ఘటనలు ఎక్కడా చోటు చేసుకోలేదని అధికారులు తెలిపారు.

## ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



కరీంనగర్, ఫిబ్రవరి 25: నగర ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస దీక్షను విరమించిన సీపీ, వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణ, దాతృత్వం, మత సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి, రూరల్ ఏసీపీ విజయకుమార్, ట్రాఫిక్ విభాగం సిబ్బంది, స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## మహిళల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

**అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**




కరీంనగర్, ఫిబ్రవరి 25: మహిళల నుంచి వచ్చే ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిర్మూలన చట్టం--2013పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారిత కేంద్రం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకల్ కమిటీ సభ్యుడు రాజారెడ్డి చట్టం ప్రధానాంశాలను వివరిస్తూ, పని ప్రదేశాల్లో మహిళల రక్షణకు ఈ చట్టం ఎంత ముఖ్యమో వివరించారు. లైంగిక వేధింపుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫిర్యాదు ప్రక్రియపై సమగ్రంగా అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ జిల్లాలో మండల స్థాయిలో ఎంపీడీవోలు నోడల్ అధికారులుగా, మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్లు నోడల్ అధికారులుగా వ్యవహరించాలని తెలిపారు. ప్రతి కార్యాలయంలో ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలు (×జజ) ఏర్పాటు చేసి, మహిళల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. పని ప్రదేశాల్లో మహిళలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రశాంతమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. చట్టంపై ఉన్న సందేహాలను నోడల్ అధికారులు నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి, మున్సిపల్ కమిషనర్లు, సిడిపిఓలు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ్ సర్వేక్షన్-2026లో మెరుగైన ర్యాంకే లక్ష్యం: మేయర్ కోలగని శ్రీనివాస్




కరీంనగర్, ఫిబ్రవరి 25: నగర పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి స్వచ్ఛ్ సర్వేక్షన్--2026లో మెరుగైన ర్యాంకు సాధించేందుకు సమిష్టిగా కృషి చేయాలని కరీంనగర్ మేయర్ కోలగని శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి పారిశుధ్య విభాగం అధికారులతో తొలి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో నగర పారిశుధ్యం మెరుగుదల, డివిజన్ వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజలకు అవగాహన, వంద శాతం చెత్త సేకరణ, వేర్వేరు చెత్త వర్గీకరణ (సెగ్రిగేషన్), డీఆర్‌సీసీల నిర్వహణ, జివిపి పాయింట్లు, ట్రేడ్ లైసెన్సులు, పారిశుధ్య యంత్రాల వినియోగం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు తప్పవని మేయర్ హెచ్చరించారు. పత్రికల్లో వస్తున్న పారిశుధ్య సంబంధిత కథనాలపై స్పందించిన మేయర్, వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు సూచించారు. పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బంది అవినీతికి పాల్పడితే సహించబోమని స్పష్టం చేశారు. ఉదయం వేళలలోనే ఫీల్డ్‌లో ఉండి పనులను పర్యవేక్షించాలని, ఫిర్యాదులకు వెంటనే స్పందించాలని సూచించారు. ప్రతి ఇంటి నుంచి చెత్తను వేర్వేరుగా సేకరించి పొడి చెత్తను డీఆర్‌సీసీలకు, తడి చెత్తను కంపోస్టు కేంద్రాలకు తరలించాలన్నారు. విలీన గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చెత్త కుప్పలు కనిపించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డివిజన్ వారీగా కార్మికులను సర్దుబాటు చేసి పారిశుధ్య పనులు నిర్వహించాలని, కమర్షియల్ ఏరియాల్లో చెత్త సేకరణ ఏజెన్సీల పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. టెండర్ నిబంధనలు పాటించకపోతే సంబంధిత ఏజెన్సీలకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. డ్రైనేజీల పరిశుభ్రత, యంత్రాల వినియోగం, ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల పూర్తి, స్వచ్ఛ్ సర్వేక్షన్ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంపై కూడా దృష్టి పెట్టాలని తెలిపారు. కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ పెండింగ్ ట్రేడ్ లైసెన్సులను త్వరగా పూర్తి చేయాలని, నగర పరిశుభ్రతపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జివిపి పాయింట్ల వద్ద చెత్త వేయకుండా పర్యవేక్షించాలని, ఓపెన్ స్థలాల్లో వ్యర్థాలు పడేస్తే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. డంప్ యార్డులో బయోమైనింగ్ ప్రక్రియను పర్యవేక్షించడంతో పాటు రూట్ మ్యాప్ ప్రకారం చెత్త సేకరణ, వర్గీకరణ కొనసాగాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్, ఎంహెచ్ఓ సుమన్, సూపర్వైజర్లు, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్లు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ కోలగని శ్రీనివాస్‌కు బీజేపీ మైనార్టీ మోర్చా సన్మానం



కరీంనగర్, ఫిబ్రవరి 25:లి కరీంనగర్ మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన కోలగని శ్రీనివాస్‌ను బీజేపీ మైనార్టీ మోర్చా నేతలు బుధవారం ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకున్న నేపథ్యంలో ఈ సన్మానం నిర్వహించినట్లు నేతలు తెలిపారు. బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, జిల్లా అధ్యక్షుడు సమీ పర్వేజ్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పవిత్ర రమజాన్ మాసాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలోని మసీదు పరిసరాలు, మైనారిటీ వాడల్లో తగిన సదుపాయాలు కల్పించాలని మేయర్‌ను కోరారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి వెలుగుల ఏర్పాట్లపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ నగర అభివృద్ధి, మైనారిటీ ప్రాంతాల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని మేయర్ కోలగని శ్రీనివాస్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు ఎండి తాజ్, ఎండి బషీరుద్దీన్, జిల్లా నాయకులు ఎండి సమీ సిద్దిక్, షాదాబ్, ఎండి అపాన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి: తెలంగాణ జాగృతి

**హామీలు నెరవేర్చకపోతే సీఎం ఇల్లు ముట్టడి చేస్తాం: గుంజపడుగు హరిప్రసాద్**



కరీంనగర్, ఫిబ్రవరి 25:లి ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఆరు గ్యారెంటీలు, అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారని, అయితే ఇప్పటివరకు మహిళలకు సంబంధించిన హామీల అమలులో స్పష్టత కనిపించలేదని ఆరోపించారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందించాలని, కళ్యాణలక్ష్మి పథకంతో పాటు తులం బంగారం ఇవ్వాలని, చదువుకునే అమ్మాయిలకు స్కూటీలు మంజూరు చేయాలని, నాలుగు వేల రూపాయల పింఛను అందించాలని డిమాండ్ చేశారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ఎన్నికల సమయంలో చెప్పిన విషయాలను ప్రభుత్వం గుర్తు చేసుకోవాలని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడి 26 నెలలు గడిచినా మహిళలకు ఇచ్చిన హామీల అమలుపై స్పష్టమైన చర్యలు కనిపించలేదని విమర్శించారు. కనీసం బడ్జెట్‌లోనైనా మహిళల సంక్షేమానికి సంబంధించిన హామీల అమలుకు కేటాయింపులు చేయాలని కోరారు. ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకోకపోతే ముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో జాగృతి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అంకం శివరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, ఆదివాసీ విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా నాయకులు వరాల శ్రీనివాస్, రంగరవేణి లక్ష్మణ్, ఊలేందుల నరేష్, చంటి శ్రీనివాస్, సంగీత రెడ్డి, జంగ అపర్ణ, ఎండి సల్మా, ఐలా ప్రసన్న, సంతోషిణి, ఉప్పరి సంగీత, బసవేణి రాజేందర్, శీలం శ్రీనివాస్, హరిష్ శేఖర్, గుండేటి తిరుపతి, గాలిపల్లి రత్నాకర్ చారి, బండ అశోక్, సంతోష్ యాదవ్, బణాల కుమారస్వామి, సబ్బని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో జాతీయ రహదారి పనుల పరిశీలన

**- అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి - మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశం**



హుస్నాబాద్,జనత న్యూస్:హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో జాతీయ రహదారిపై కొనసాగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారి మధ్యలో నిర్మిస్తున్న డివైడర్ పనులను నిశితంగా పరిశీలించిన ఆయన, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు.పనుల పురోగతిపై అధికారులతో చర్చించిన మంత్రి, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా పనులను నిర్ణీత గడువులోగా వేగంగా పూర్తి చేయాలని సూచించారు.డివైడర్ నిర్మాణం పూర్తయిన వెంటనే రహదారికి ఇరువైపులా, మధ్యలో అందమైన పూల మొక్కలు, చెట్లు నాటి పచ్చదనం పెంపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పట్టణ సుందరీకరణలో భాగంగా చేపట్టిన ఈ పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఆయన కోరారు.

# రుణాల పంపిణీ లక్ష్యానికి చేరువలో జిల్లా

**ఏప్రిల్--డిసెంబర్‌లో రూ.11,358.47 కోట్లు మంజూరు**




కరీంనగర్, ఫిబ్రవరి 25: జిల్లాలో వివిధ రంగాలకు రుణాల పంపిణీ లక్ష్య సాధన దిశగా పురోగతి సాధిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 2025 నుండి డిసెంబర్ 2025 వరకు రూ.11,358.47 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని కెడీసీసీబీ సమావేశ మందిరంలో బ్యాంకర్లు, జిల్లా అధికారులతో కలిసి రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జీపీవై, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాల రుణాల పురోగతిపై డీసీసీ, డీఎల్ఆర్సీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుండి డిసెంబర్ వరకు 84.55 శాతం రుణాలు పంపిణీ చేసినందుకు బ్యాంకర్లను కలెక్టర్ అభినందించారు. జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు పూర్తి సహకారం అందించాలని, వంద శాతం లక్ష్య సాధన కోసం బ్యాంకర్లు, శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతులు రుణాలను రీన్యూవల్ చేసుకునే అంశంపై అవగాహన కల్పిస్తూ వ్యవసాయ శాఖతో కలిసి ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. మంజూరైన రుణాల్లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.4,665.81 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగానికి రూ.2,329.25 కోట్లు, విద్యా రుణాలకు రూ.14.52 కోట్లు, గృహ రుణాలకు రూ.161.52 కోట్లు, స్వయం సహాయక సంఘాలకు రూ.918.38 కోట్లు, ఇతర రంగాలకు రూ.3,268.99 కోట్లు మంజూరైనట్లు వివరించారు. అర్హులైన రైతులకు రుణాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న రుణాల ప్రతిపాదనలను త్వరితగతిన పరిష్కరించాలని బ్యాంకర్లకు సూచించారు. మంజూరైన రుణాలను లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాలు సకాలంలో తిరిగి చెల్లించేలా శాఖల అధికారులు రికవరీపై శ్రద్ధ వహించాలని తెలిపారు. యు-వతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో బ్యాంకర్లు చొరవ చూపాలని సూచించారు. ప్రధానమంత్రి స్వానిది, పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ యోజన పథకాల కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఆర్థిక చేర్చిక కార్యక్రమంలో భాగంగా "కేవైసీ -- సురక్షిత బ్యాంకింగ్‌కు మీ తొలి అడుగు" నినాదంతో జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. వినియోగదారులు తమ ఖాతాలను తాజా పత్రాలతో నవీకరించుకోవాలని సూచించారు. క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తులను తిరిగి పొందేందుకు సంబంధిత బ్యాంకులను సంప్రదించాలని, యూడీజీఏఎమ్ (ఖణ+ూవీ) పోర్టల్ ద్వారా అన్‌క్లైమ్డ్ డిపాజిట్ వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. జీరో బ్యాలెన్స్, ఇతర పొదుపు ఖాతాలు కలిగిన వారు ఆధార్, పాన్ వివరాలతో కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకుని వ్యాపార అభివృద్ధికి వినియోగిస్తూ సకాలంలో చెల్లింపులు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఎల్డీఎం ఆంజనేయులు, ఆర్బీఐ ఎల్డీఓ యశ్వంత్, నాబార్డ్ డీడీఎం జయప్రకాశ్, ఎస్‌బీఐ ఏజీఎం వెంకటేష్, యూబీఐ ఏజీఎం, టీజీబీ ఆర్ఎం బాలనాగు, కెడీసీసీబీ సీఈఓ సత్యనారాయణ, వివిధ బ్యాంకుల అధికారులు, శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల అంతం అసాధ్యం.. కేంద్రానివి పగటి కలలు: చాడ వెంకటరెడ్డి

**రైతాంగానికి భరోసా ఇవ్వాలి.. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మత్తులు చేపట్టాలి**



కరీంనగర్, ఫిబ్రవరి 25: దేశంలో మావోయిస్టుల నిర్మూలన అసాధ్యమని, అసమానతలు, ఆకలి కేకలు ఉన్నంతకాలం ఉద్యమాలు కొనసాగుతూనే ఉంటాయని సీపీఐ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో పరిపాలన కొనసాగిస్తోందని ఆయన విమర్శించారు. బుధవారం నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మావోయిస్టుల ఏరివేతపై డెడ్‌లైన్‌లు పెట్టి పోలీసులను ఉసిగొల్పడం అప్రజాస్వామికమని అన్నారు. రాజ్యాంగబద్ధ పాలనను వీడి నియంతృత్వ విధానాలతో దేశంలో అలజడి సృష్టించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. వేలాది మంది పోలీసుల బూట్ల చప్పుళ్ల మధ్య సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మావోయిస్టుల నిర్ణయాలు తాత్కాలిక విరామమే కాని ఉద్యమం అంతం కాదని పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మావోయిస్టులపై చేస్తున్న వ్యాఖ్యలు సమర్థనీయం కాదని, అవి అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. తెలంగాణలో కమ్యూనిస్టుల త్యాగాల చరిత్ర ఉన్న నేపథ్యంలో బీజేపీ రాజకీయ పట్టు సాధించాలనుకోవడం కలగానే మిగిలిపోతుందని అన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన కొమ్మెర ఘటనను ప్రస్తావిస్తూ, అగ్రవర్ణ అహంభావానికి చిన్నారి బలైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, ఎఫ్ఐఆర్ ప్రతిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలకు కట్టుబడి ఉండాలని, రైతు భరోసా నిధులను పూర్తిగా విడుదల చేయాలని కోరారు. యాసంగి సీజన్‌లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి పథకం వంటి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, కాళేశ్వరం, దేవాదుల, మల్లన్న సాగర్ ప్రాజెక్టులకు మరమ్మత్తులు చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలని సూచించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పాంబండ ఆలయానికి 3.12 ఎకరాల స్థలం కేటాయింపు

**రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు భక్తుల కృతజ్ఞతలు**



చిగురుమామిడి,జనత న్యూస్:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ స్వయంభూ పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 3 ఎకరాల 12 గుంటల స్థలాన్ని కేటాయించడంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర కేబినెట్ ఈ మేరకు తీసుకున్న నిర్ణయం పట్ల ఆలయ పీఠాధిపతులు పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ హుమేష్ స్వామిజీ రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం ఆలయంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్, ఉపసర్పంచ్ కాశవేణి విజయరాజు యాదవ్ తదితరులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా వెలుగొందుతున్న ఈ క్షేత్రం, మరో 'కొండగట్టు'లా దినదినాభివృద్ధి చెందుతోందని ఆకాంక్షించారు.ఆలయ అభివృద్ధికి గతంలో సహకరించిన మాజీ ఎమ్మెల్యేలు సతీష్ కుమార్, చాడ వెంకటరెడ్డిలకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. స్థల కేటాయింపుతో పాటు, భవిష్యత్తులో ఆలయ విస్తరణకు, భక్తుల సౌకర్యార్థం మరిన్ని నిధులు మంజూరు చేసి ప్రభుత్వం సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా పలువురు నేతలు పాల్గొన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, సీపీఐ జిల్లా నాయకులు తేరాల సత్యనారాయణ, బీజేపీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పూల లచ్చిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు కొలుగూరి మోహన్ రెడ్డి, తేరాల అమర్, మిడివెల్లి వెంకటయ్య, ముక్కెర సదానందం, ఆలయ సిబ్బంది కీసర ప్రవీణ్ కుమార్, నీలిగొండ వెంకటేష్ పాల్గొని ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# హుస్నాబాద్‌లో అభివృద్ధిని ఓర్వలేకే బీఆర్ఎస్ విమర్శలు

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు**



హుస్నాబాద్, జనత న్యూస్: హుస్నాబాద్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేకే బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారానికి దిగుతున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు విమర్శించారు. గౌరవెల్లి ప్రాజెక్టు అంశంపై బీఆర్ఎస్ నేతలు ప్రెస్‌మీట్ పెట్టడం విడ్డూరమని అన్నారు. పది సంవత్సరాల అధికారంలో ఉన్నప్పటికీ ప్రాజెక్టు పూర్తి చేయకుండా రైతులను మోసం చేశారని ఆరోపించారు.హుస్నాబాద్ ఎమ్మెల్యే, బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి ప్రాజెక్టుకు నీరు తీసుకురాకపోతే ఓట్లు అడగనని స్పష్టంగా ప్రకటించిన నాయకుడని పేర్కొన్నారు. దేవాదుల ప్రాజెక్టు నుంచి నీరు అందించే దిశగా చర్యలు చేపట్టి పనులు వేగవంతం చేస్తున్నారని తెలిపారు.

గత ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని, ప్రాజెక్టు కూలిపోయిన ఘటన ప్రజలకు తెలిసిన విషయమేనన్నారు. మాటలు కాకుండా అభివృద్ధి పనులే సమాధానమని పేర్కొన్నారు. హుస్నాబాద్ బస్టాండ్ అభివృద్ధి, సర్కిల్ కూడళ్ల నిర్మాణం, 250 పడకల ఆసుపత్రి అభివృద్ధి, కొత్తపల్లి టూ హుస్నాబాద్ ఫోర్‌లైన్ రహదారి పనులు, ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టడం వంటి పనులు జరుగుతున్నాయని వివరించారు.ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ, బతుకమ్మ ఘాట్ నిర్మాణం, గ్రామాలు,పట్టణాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సీసీ రహదారుల ఏర్పాటు వంటి పనులతో ప్రజల్లో సంతృప్తి నెలకొందన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 16 సీట్లు లభించడం అభివృద్ధికి ప్రజల మద్దతేనని వ్యాఖ్యానించారు.రైతు భరోసా నిధుల జమలో స్వల్ప జాప్యం జరిగిందని అంగీకరించిన ఆయన, త్వరలోనే రైతుల ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై ప్రభుత్వం పరీక్షల దృష్ట్యా ఆలోచనలో ఉందన్నారు. బీఆర్ఎస్ నేతలు విమర్శలకే పరిమితం కాకుండా అభివృద్ధికి సహకరించాలని బంక చందు కోరారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పోలు సంపత్, మీర్జాపూర్ సర్పంచ్ వేల్పుల సంపత్, బల నాయక్ తండ సర్పంచ్, జవహర్లాల్ ఏఎంసి డైరెక్టర్ బాలయ్య, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ తిరుపతి నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్నరాజు, రమేష్ నాయక్, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పుల్లెల బంక్వేట్‌లో పేకాట

తిమ్మాపూర్, జనతా న్యూస్ : కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్ లో పుల్లెల బంక్వేట్ హాల్లో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధ వారం దాడి చేశారు. పుల్లెల బంక్వేట్ హాల్ లో పేకాట ఆడుతున్న పక్కా సమాచారం మేరకు కరీంనగర్ టాస్క్ ఫోర్స్ ఏసిపి ఆదేశాల మేరకు దాడులు చేసినట్లు టాస్క్ ఫోర్స్ ఎస్సై సురేందర్ తెలిపారు. పుల్లెల బంక్వేట్ లో గదిలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న ఏడు సెల్ ఫోన్ లను, రూ.21,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఓనర్ పుల్లెల మీనయ్య తోపాటు రాంనగర్ కి చెందిన మండల వెంకటేష్, వేల్పుల బానయ్య, తోడుపునూరి ఆశిష్ కుమార్, ఎలిగేడుకు చెందిన వడ్డే సంపత్, అశోక్ నగర్ కు చెందిన కట్ట శంకర్, అలుగునూర్ కి చెందిన తిప్పిరి శెట్టి లక్ష్మన్ లను పట్టుకొని నగదు, సెల్ఫోన్లను ఎల్ఎండి పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు ఎస్సై సురేందర్ తెలిపారు.

# పీఎం సంసద్ క్రీడా మహోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలి: దొడ్ల ప్రశాంత్



బెజ్జంకి, ఫిబ్రవరి 25: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రేరణతో నిర్వహిస్తున్న పీఎం సంసద్ క్రీడా మహోత్సవాన్ని బెజ్జంకి మండలంలోని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ బెజ్జంకి మండలం సోషల్ మీడియా కన్వీనర్ దొడ్ల ప్రశాంత్ పిలుపునిచ్చారు. బుధవారం బెజ్జంకిలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో మార్చి 1 నుండి 3 వరకు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మార్చి 5 నుండి 7 వరకు పార్లమెంట్ స్థాయి-లో మహా క్రీడోత్సవం జరుగుతుందని వివరించారు. కబడ్డీ, వాలీబాల్, హాకీ, కోకో తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మానకొండూరు నియోజకవర్గంలో జరిగే అసెంబ్లీ స్థాయి పోటీల్లో విజేతలు, రన్నర్-అప్ జట్లు పార్లమెంట్ స్థాయి పోటీలకు అర్హత సాధిస్తాయని తెలిపారు. విజేతలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. బెజ్జంకి మండలానికి చెందిన క్రీడాకారులు ఫిబ్రవరి 25 నుండి 27 వరకు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు కోసం మండల బీజేపీ నాయకులను సంప్రదించాలని కోరారు. యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com